# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 3-5-2025 పేజీలు: 16

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# ప్రమాదాలు కూడా ప్రభుత్వ హత్యలేనా

## ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, మే 2, మేజర్ న్యూస్:** చందనోత్సవంలో సింహాచలం కొండపై గోడ కూలిన సంఘటనలో మరణాలు రాజకీయ హత్యలైతే.. వైసీపీ హయంలో జరిగిన ప్రమాదాల్లో చోటు చేసుకున్న మరణాలు కూడా రాజకీయ హత్యలేనా అని గంటా ప్రశ్నించారు శుక్రవారం ఉదయం ఎంవిపి కాలనీలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఫార్మా కంపెనీలు ఇచ్చే నష్ట పరిహారంతో చందనోత్సవం గోడ కూలిన ఘటన పరిహారాన్ని పోల్చడం సరికాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎసెన్షియా ఫార్మా, సినర్జీ యాక్టీవ్ కంపెనీ ప్రమాదాల్లో మఅతులకు రూ. కోటి చొప్పున పరిహారాన్ని అందించాం. వైసీపీ అధికారంలో ఉండగా ఆక్సిజన్ అందక రుయా ఆస్పత్రిలో 11 మందికి.. దేవీపట్నం బోట్ ప్రమాదంలో 12 మందికి.. అన్నమయ్య ఆనకట్ట (తరువాయి 2వ పేజీలో)

## రామానాయుడు స్టూడియోకి

# 'సుప్రీం'లో చుక్కెదురు




**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

సురేష్ ప్రొడక్షన్స్ ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. విశాఖ రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సురేశ్ ప్రొడక్షన్స్ కి ఊరట దక్కలేదు. ఫిలిం సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు వాడుకోవచ్చని జగన్ ప్రభుత్వం అనుమతించింది. గత ప్రభుత్వ నిర్ణయాన్ని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని షోకాజ్ నోటీసు ఇచ్చింది కూటమి ప్రభుత్వం. ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు సురేష్ ప్రొడక్షన్స్.దీనిపై జస్టిస్ అభయ్, ఎస్ ఒకా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ పిటిషన్ లో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం అడుగుతున్నారు, అది కుదరదని తేల్చి చెప్పింది సుప్రీంకోర్టు. అవసరం అనుకుంటే.. ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలన్నారు. తమ పిటిషన్ ను ఉపసంహరించుకుంటామని సురేశ్ ప్రొడక్షన్స్ తెలపగా, అందుకు ధర్మాసనం అనుమతించింది.

### అసలేంటీ వివాదం?

విశాఖలో సినీ పరిశ్రమను ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భీమిలి బీచ్ రోడ్డులో మధురవాడలో 34.44 ఎకరాల భూమిని రామానాయుడు స్టూడియో కోసం సురేశ్ ప్రొడక్షన్‌కు ఎకరా 52 లక్షలు చొప్పున కేటాయించింది. అప్పుడు భూమి ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు వెనక్కి తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

రామానాయుడు స్టూడియోకు 34.44 ఎకరాలు కేటాయిస్తే.. అందులోని 15.17 ఎకరాలను వైసీపీ ముఖ్య నేతలు రియల్ ఎస్టేట్ ల్యాండ్‌గా మార్చేశారంటూ కూటమి సర్కార్ ఆధారాలు చూపిస్తోంది. స్టూడియో కోసం ఇచ్చిన భూముల్లో లేఅవుట్ వేస్తున్నామని, దానికి అనుమతులు ఇవ్వాలని జీవీఎంసీకి 2023 మార్చి 2న సురేశ్ ప్రొడక్షన్స్‌పై ఒత్తిడి తెచ్చి దరఖాస్తు చేయించారట. అధికారుల నుంచి పర్మిషన్ రాకుండానే భూమిని లేఅవుట్‌గా మార్చేసి ప్లాట్లుగా విభజించారని లోకల్ టాక్. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు.. స్టూడియో భూముల్ని అడ్డగోలుగా కొట్టేసే కుట్ర చేస్తున్నారని జనసేన నేతలు గతంలో నిరసనలు కూడా చేశారు. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఇదే అంశంపై సుప్రీంకోర్టులో కేసు వేశారు. దీంతో ఆ భూమిలో లేఅవుట్ వేయకుండా కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆ విల్లాల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం రావడంతో విశాఖ తూర్పు ఎమ్మెల్యేగా మళ్లీ గెలిచిన రామకృష్ణబాబు ఈ భూములు వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూముల అంశంపై నివేదిక ఇవ్వాలని విశాఖ జిల్లా కలెక్టర్‌ను కోరింది ప్రభుత్వం. నిబంధనలకు విరుద్ధంగా సురేశ్ ప్రొడక్షన్స్ సంస్థ 15.17 ఎకరాల్లో లేఅవుట్ వేసిన మాట నిజమేనని కలెక్టర్ నివేదించినట్లు తెలుస్తోంది. (తరువాయి 2వ పేజీలో)

# ముగిసిన త్రీ సభ్య కమిటీ విచారణ

- **నివేదికతో అమరావతికి బయలుదేరిన అధికారులు**
- **అధికారుల సమాధానాలపై కమిటీ అసంతృప్తి**
- **మరో 24 గంటల్లో నివేదిక ప్రభుత్వానికి అందజేత**
- **చందనోత్సవం మరణాలపై ప్రభుత్వం సీరియస్**
- **అధికారులపై చర్యలకు రంగం సిద్ధం**

**(విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్)**

శ్రీ సింహాచల వరాహ క్షేత్రంలో చందనోత్సవం రోజున జరిగిన ప్రమాదంపై నియమించిన దర్యాప్తు కమిటీ రెండో రోజైన శుక్రవారం విచారణ కొనసాగించింది. కమిటీ సభ్యులు ముందుగా సంఘటన స్థలానికి చేరుకొని అధికారులను, వైదిక పెద్దలను విచారించారు. అనంతరం సర్క్యూట్ హౌస్ లో జరుగుతున్న ఈ విచారణకు దేవాదాయ, టూరిజం శాఖ అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ కమిటీ ముందు హాజరయ్యారు. వైదిక సంప్రదాయాలకు విరుద్ధంగా గోడ నిర్మాణం చేశారన్న అంశం ఈ సందర్భంగా వెలుగు చూసింది. పూర్తిస్థాయిలో సంబంధిత అధికారుల నుంచి వివరాల రాబట్టి మరో 24 గంటల్లో ప్రభుత్వానికి త్రిసభ్య కమిటీ సభ్యులు నివేదికను అందించనున్నారు. అయితే ఈ విచారణలో పలువురు అధికారులు ఇస్తున్న సమాధానాల పట్ల త్రిసభ్య కమిటీ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చివరికి ఇది మానవ తప్పిదం కాదు పకృతి పరంగా ఏర్పడిన తప్పిదముగా చెప్పేందుకు ప్రయత్నాలు



చేస్తున్నారు.ఈ ఘటనపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతల నుంచి ఆరోపణల వచ్చిన నేపథ్యంలో సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఆగమేఘాల మీద ఈ కమిటీ ఏర్పాటు చేసి ఈ ఘటనపై నిజ నిజాలు నిర్ధారించి నివేదిక అందించాలని ఆదేశించింది.విచారణ అధికారుల ముందు హాజరైన వివిధ శాఖల అధికారులు సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ నివేదిక ఇచ్చిన అనంతరం ముందుగా జిల్లా కలెక్టర్ పై నేపాన్ని నెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.సుమారు నెల రోజులు సమయంలో నిర్మించాల్సిన గోడను నాణ్యత లోపంతో చందనోత్సవం దగ్గరగా ఉందనే ఉద్దేశంతో హడావిడిగా పది రోజులలో ఈ గోడను నిర్మించడమే భక్తుల (తరువాయి 2వ పేజీలో)

# చీఫ్ సెక్రటరీని కలిసిన మేయర్



**విశాఖపట్నం, మే 2, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కు నూతనంగా ఎన్నికైన మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ను అమరావతి సచివాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. మహా విశాఖ నగర అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని చీఫ్ సెక్రటరీని మేయర్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె . విజయానంద్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ , రాష్ట్ర అభివృద్ధి నేపథ్యంలో మహా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు జీవీఎంసీ లో సుపరిపాలనను సాగిస్తూ విశాఖ నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు, అందించవలసిన సంక్షేమ కార్యక్రమాలు పై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ పీలా శ్రీనివాసరావును ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును వారు కోరారని మేయర్ తెలిపారు.

## వీఎంఆర్డీఏ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**విశాఖపట్నం, మే 2, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ ఉద్యోగ భవన్ లో అన్ని విభాగాల్లో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, సంస్థకు వచ్చే ప్రజలకు, ఫిర్యాదిదారులకు జవాబుదారీతనంగా ఉండాలని, సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వారిని ఒకే పనిమీద మాటిమాటికి సంస్థ చుట్టు తిరగకుండా చూడాలన్నారు. వి ఎం ఆర్ డి ఎ కి చెందిన భూముల పరిరక్షణకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని సూచించారు. సంస్థ కి చెందిన సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, వి ఎం ఆర్ డి ఎ కి చెందిన విషయాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఇంజనీరింగ్, ప్లానింగ్, ఎస్టేట్, పరిపాలన విభాగాల ఉద్యోగులతో మాట్లాడారు. ఈ పర్యటనలో కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్ కార్యనిర్వహక ఇంజినీర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో సాఫ్ట్వేర్ ఉద్యోగిని మృతి



**విశాఖపట్నం, మే 2, మేజర్ న్యూస్:** విశాఖ నగరం కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మురళీనగర్ అయ్యప్ప నగర్ సాఫ్ట్వేర్ ఉద్యోగిని కరెంట్ షాక్ తో శుక్రవారం మృతి చెందారు పద్మవతి (29) పాల ప్యాకెట్లు రెండో అంతస్తు నుంచి కేబుల్ వైర్ ద్వారా పైఅంతస్తుకు తీస్తున్న క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు ఆమె భర్త అజయ్ 5వ పట్టణ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న 5వ పట్టణ పోలీసులు,సీఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు.

## నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి




**బొబ్బిలి,మే 2: మేజర్ న్యూస్:** పాఠశాల విద్యలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సెల్లర్ జె సి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.రాష్ట్రప్రభుత్వం విద్యారంగంలో గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే అమలు చేస్తూ మరింత గందరగోళ పరిస్థితులు కల్పిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం 6 రకాల పాఠశాలలను నెలకొల్పితే ఈ ప్రభుత్వం 9 రకాల పాఠశాలలనుఏర్పాటు చేయటానికి చూస్తున్నాదని అన్నారు అలాగే గతప్రభుత్వం 3,4,5,తరగతులను మాత్రమే ఉన్నతపాఠశాలల్లో కలిపితే ఈ ప్రభుత్వ 1,2,తరగతులను కూడా ఉన్నత పాఠశాలలో కలుపుతుందన్నారు.ఒక్కొక్క పాఠశాల ఒక్కొక్క తీరును విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని ప్రకటించటం తీవ్రగందరగోళం నెలకొన్నదని అన్నారు.వీటిని సరిచేయాలని కోరుతూ ఈ నెల 5వ తేదీన పాత తాలూకా కేంద్రాల్లోనిరసన లు,9వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నా 14 వ తేదీనవిజయవాడ లో రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియచేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బి జోగినాయుడు మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం,విద్యాహక్కు చట్టం ప్రకారం మాతృభాషా మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు మేమో 57 ప్రకారం 2003 డి యెస్ సి వారికి ఓ పి యెస్ అమలు చేయాలి 12 వ పి అర్ సి ప్రకటించి మధ్యంతర భృతిని ఇవ్వాలి బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బకాయిపడిన కరువు భత్యాలను తక్షణమే చెల్లించాలి. 11వ పి అర్ సి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు డిమాండ్ల పరిష్కారం కోసం ఎపిటీఎఫ్ చేపడుతున్న దశల వారి నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని వారు కోరారు.

## అక్రమ కట్టడాలపై నోటీసులు జారీ చేసిన తహసిల్దార్




**పాచిపెంట, మే 2, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పాచి పెంట ఎగువ వీధిలో గ్రామ కంఠంకు చెందిన భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న భవనంపై మండల తహసిల్దార్ డి రవి శుక్రవారం వాటాహుటిన నోటీసులు జారీ చేశారు. నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయక పోతే చట్టపరంగా చర్యలు తీసుకోవలసి ఉంటుందని వీఆర్వో ద్వారా నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో తాసిల్దార్ డి రవి మాట్లాడుతూ గతంలో కూడా అక్రమ భవన నిర్మాణాలపై నోటీసులు జారీ చేశామని అన్నారు. భావన నిర్మాణము నిలుపుదల చేస్తామని లిఖిత పూర్వకంగా అక్రమ కట్టడాలుపై ఇచ్చిన వాంగ్మూలం తన దగ్గర ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా గోశాల నిర్మాణం కోసం గుమ్ములు తవ్వుతున్నట్లు తెలిపినప్పటికీ గ్రామ కంఠం భూమిలో గోశాలలు నిర్మించరాదని అక్రమ కట్టడదారులకు తెలుపుతూ గోశాలలను కూడా నిలుపుదల చేయడానికి సంబంధిత ఉపాధి హామీ ఎపిఎం కు సమాచారం అందించామని తెలిపారు. అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నట్లు ఆ వీధికి చెందిన కొంతమంది మహిళలు గురువారం తన వద్దకు వచ్చి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ప్రధాన మంత్రి మోడీ పర్యటన ఉన్న సందర్భంగా కొంచెం ఆలస్యమైనట్లు తెలిపారు. శుక్రవారం కూడా ఆ రెండు వీధులు కి చెందిన మహిళలు వచ్చి ఫిర్యాదు చేయడంతో తక్షణమే నిలుపుదల చేయాలని అక్రమ కట్టడదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులను అతిక్రమించి భవన నిర్మాణాలు జరిపితే కోర్టు ఆదేశాల ప్రకారము 9వ తారీకు తర్వాత పడగొట్టడం జరుగుతుందని విలేకరులకు తెలిపారు. రెండు వీధులకు అవసరమయ్యే గ్రామ కంఠం భూమిని ఏ ఒక్కరి స్వార్థం కోసం ఆక్రమిస్తే ఈ నెల 9 తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై ఎగువ వీధి ప్రజలు ఆందోళన చందనవసరం లేదని న్యాయం వైపే అధికారులు ఉంటారని అన్నారు.

## భీమిలి సాగర తీరంలో మహిళ మృతదేహం



**విశాఖపట్నం, మే 2, మేజర్ న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో,భీమిలి సాగర తీరంలోని ఫార్ర్యూన్ లేఔట్లో మహిళ మృతదేహం కలకలం రేపింది. శుక్రవారం ఉదయం సగం కాలి ఉన్న మృతదేహాన్ని అక్కడ ఉన్న స్థానికులు గుర్తించి భీమిలి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,దర్యాప్తు చేపట్టారు. మహిళను చంపి మృతదేహాన్ని కాల్చడానికి ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

(మొదటి పేజీ తరువాయి)

## 'సుప్రీం'లో చుక్కెదురు

భూమిని కేవలం ఫిల్మ్ స్టూడియో అభివృద్ధి, అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం ఉపయోగించాలనే నిబంధనలు ఉన్నాయి. ఆ రూల్స్‌ను బ్రేక్ చేస్తూ.. 15.17 ఎకరాల భూమిని నివాస యాజమాన్యంగా మార్చేందుకు అనుమతి కోరినట్లు పక్కా అధారాల్ని నివేదికలో పొందుపరిచారట కలెక్టర్. దీంతో సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖలో కేటాయించిన 34.44 ఎకరాల భూమిలో 15.17 ఎకరాల భూమిని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిలిం స్టూడియో, అనుబంధ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన భూమిని ఇతర అవసరాలకు వాడటంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. విచారణ చేసి భూ వినియోగ మార్పు హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నివేదిక అందజేశారు. దీంతో, నిబంధనలు ఉల్లఘించినందుకు ఆ 15.17 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని కూటమి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.

## ముగిసిన త్రీ సభ్య కమిటీ విచారణ

పాలిట శాపంగా మారింది. అయితే ఈ విషయంలో ప్రభుత్వానిది తప్పు లేదని కొందరు సిబ్బంది తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల జరిగిన ఘటనగా చూపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ప్రభుత్వం పలువురు పై చర్యలు తీసుకుంటుంది. ఎవరిపై వేటు పడుతుందో అనేది పలువురు అధికారులలో టెన్షన్ మొదలైంది.

### త్రిసభ్య కమిటీ సభ్యులు ఏమన్నారు అంటే?

ఇదిలా ఉండగా త్రిసభ్య కమిటీ చైర్మన్ సురేష్ కుమార్ సంచలన కామెంట్స్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కమిటీ ప్రాథమిక విచారణ పూర్తి అయిందని వెల్లడించారు. శుక్రవారం ఆగమ శాస్త్ర పండితులతో మాట్లాడమని తెలియజేశారు.ఇప్పటి వరకు జరిగిన విచారణ బట్టి

ఎలాంటి అనుమతులు లేకుండా ఈ గోడ నిర్మాణం చేపట్టారని ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు వివరించారు. గోడ నిర్మాణానికి దేవస్థాన అధికారుల నుంచి కానీ, ఇతర అధికారుల నుంచి గాని లిఖితపూర్వక ఆదేశాలు అందలేదని, నోటి మాట మీద హడావిడిగా నిర్మాణ పనులు జరిగాయని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ నియమ నిబంధనలు తుంగలోకి తొక్కారని కమిటీ చైర్మన్ స్పష్టం చేశారు. గోడ వద్ద శాంపిల్స్ తీసుకున్నాం. అవసరమైతే మరోసారి కొంత మంది భక్తులను కూడా విచారిస్తామని వెల్లడించారు. ఈ పనులు 2024 ఆగస్ట్ నెలలోనే పూర్తి కావాలి. పూర్తి రిపోర్ట్ ఇచ్చే ముందు భవిష్యత్ లో ఈలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగర్తలు నివేదిక రూపం లో ఇస్తాం. ఇప్పటి వరకు చేసిన విచారణ మీద శనివారం ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని చెప్పారు.

## ప్రమాదాలు కూడా ప్రభుత్వ హత్యలేనా

గేట్లు కూలి 39 మందికి రూ.10 లక్షల చొప్పున మాత్రమే వైసీపీ ప్రభుత్వం పరిహారాన్ని అందించిన విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తు చేసుకోవాలి. బాధ్యత గల రాజకీయ పార్టీగా వైసీపీ నాయకులు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాల్సి ఉండగా.. సున్నితమైన చందనోత్సవం దుర్ఘటనను కూడా రాజకీయ లబ్ధికి వాడుకోవడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శమన్నారు . రూ. 25 లక్షల పరిహారం తీసుకున్న మృతుల కుటుంబీకులకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.75 లక్షల బ్యాలెన్స్ ఇస్తామని బాధితులను బాధ పెట్టేలా జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం సరికాదని మొన్నటి ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితమై ఘోర ప్రభావాన్ని మూటగట్టుకున్న వైసీపి త్వరలో అంతర్ధానమైపోయే పార్టీ. జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారని పగటి కలలు కంటున్నారు. సింహాచలం కొండపై గోడ కూలిన ప్రాంతం గ్రామ బలిహరణం ఆవల ఉన్నప్పటికీ.. యాత్రికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని వైదిక సంప్రదాయం ప్రకారం అవసరమైన అన్ని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శాంతి హోమం కూడా చేయనున్నారు. సంప్రోక్షణ చేయలేదు, శుద్ధి చేయలేదు, అని వైసీపీ నాయకులు ప్రకటనలు చేసి భక్తులను అయోమయానికి గురి చేయవద్దు. దేవాలయాల పట్ల.. హిందూ సంప్రదాయాల పట్ల జగన్మోహన్ రెడ్డి తీరు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ప్రసాద స్వీకరణ.. అక్షింతల విషయంలో ఆయన వైఖరిని అందరూ చూశారు. సింహాచలం దేవస్థానంలో ప్రసాద్ స్కీం 2022 డిసెంబర్ 12 వ తేదీన మంజూరైంది. 24 నెలల్లో ఆ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అధికారంలో ఉన్నంత వరకూ 5 శాతం పనులు కూడా చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రసాద్ స్కీం పనులు వేగవంతం చేశాం. సింహాచలం కొండపై గోడ ప్రమాదంలో బాధ్యులు ఎంతటి వారైనా కఠినమైన చర్యలుంటాయి. అమరావతిలో ప్రధాని కార్యక్రమానికి ఆహ్వానం అందలేదన్న ప్రచారం తప్పు. ఆహ్వానం అందింది. ముందుగా ఏర్పాటు చేసుకున్న స్థానిక కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉన్నందున వెళ్లలేకపోయా. మృతుల ఒంటిపై బంగారం మాయమైందని సమాచార లోపం వల్ల పత్రికల్లో వార్తలు వచ్చాయి. పోస్టుమార్టం సమయంలో ఆ వస్తువులను జాగ్రత్త పరిచిన వైద్య వర్గాలు బంధువులకు అప్పజెప్పడం జరిగింది.




## ఆధార్ నమోదు కేంద్రాలు
# సద్వినియోగం చేసుకోవాలి



### ఎండిఓ వెంకన్న బాబు

**రావికమతం మే 2 మేజర్ న్యూస్ :** ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను సద్వినియోగ పరచుకోవాలని ఎండిఓ కే. వెంకన్న బాబు కోరా రు. 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ కేంద్రాల్లో ఆధార్ నమోదు చేస్తారని తెలిపారు. ఈనెల 5న జెడ్. బెన్నవరం, 6 న పి. పొన్నవోలు, 7 న దొండపూడి, 8న కొత్తకోట -1, 12న గొంప, 13 గుడివాడ, 14న కన్నంపేట, 15న జెడ్.బెన్నవరం సచివాలయల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఈ ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహించనున్నామని ఆయన చెప్పారు.. ఆయా గ్రామాల ప్రభుత్వ సిబ్బంది విధిగా ప్రతి కేంద్రంలో 50 మంది పిల్లల చొప్పున ఆధార్ నమోదు చేయించాలని ఆదేశించారు.

## సిపిఐ సీనియర్ సభ్యునికి సత్కారం



**గాజువాక, మే 2 , మేజర్ న్యూస్**

సిపిఐ సీనియర్ సభ్యులు ఎల్లెటి దేముళ్ళు ను గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. శుక్ర వారం పెద గంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె స్టాలిన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎల్లేటి దేము ల్లు సిపిఐ సీనియర్ సభ్యునిగా ఉంటూ ప్రజా పోరాటాల లో పాల్గొన్నారని కొనియాడారు . అనంతరం దేముళ్ళ ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏల్లేటి శ్రీనివాస్ , జి. ఆనంద్ , పి. దుర్గా రావు , కె. అచ్యుత రావు, గణేష్ , మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కె. వనజాక్షి , పిల్లా సూర్య పద్మ పాల్గొన్నారు .

## బాలికలకు కిషోరి వికాసంపై అవగాహన



**దేవరాపల్లి, మే 2, (మేజర్ న్యూస్ ) :**

మండలంలోని కొత్తపెంట, దేవరాపల్లి తదితర గ్రామాలలో కిశోరి వికాసంపై వేసవి శిక్షణ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో ఉన్న కిశోర బాలికలంతా హాజరు అయ్యారు. కె.కోటపాడు ప్రాజెక్ట్ వేచలం సెక్టార్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి, కొత్త పెంట సచివాలయం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి ఆర్.భవాని, దేవరాపల్లిలోని సచివాలయం -1 పరిధిలో మహిళా సంరక్షణ కార్యదర్శి సంధ్యారాణి, ఏఎన్ఎం డి. హైమా, అంగన్వాడి టీచర్ శ్రీదేవి ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కిశోరి బాలికలంతా ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. తరువాత కౌమార బాల బాలికలు సమస్యలు పై చర్చించుకొని, బాలికలంతా తోటి స్నేహితులతో కలిసి ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపెంట అంగన్వాడీ కార్యకర్తలు వెంకటరత్నం, నారాయణమ్మ, అంగన్వాడీ ఆయా దేవి, కిషోరి బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వయోజనులు గతానికి వారధులు భవిష్యత్తుకు మార్గదర్శకులు

### మనం వారి మార్గదర్శకత్వాన్ని విలువైనదిగా పరిగణించాలి
### భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము




**అనకాపల్లి ప్రతినిధి/కశింకోట, మే 2 మేజర్ న్యూస్:**

తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శుక్రవారం (మే 2, 2025) రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం జరిగిన 'ఏజింగ్ విత్ డిగ్నిటీ' కార్యక్రమానికి భారత రాష్ట్రపతి హాజరయ్యారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ పోర్టల్ ప్రారంభం, సీనియర్ సిటిజన్స్ హోమ్‌ల వర్చువల్ ప్రారంభోత్సవం, సహాయాలు మరియు సహాయక పరికరాలు పంపిణీ చేసారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కొరకు ప్రతిజ్ఞ చేసారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన సీనియర్ సిటిజన్స్ హోమ్ ల వర్చువల్ గా ప్రారంభోత్సవంలో భాగంగా అనకాపల్లి జిల్లా కసింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ వారిచే నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ హోమ్ ను గౌరవ భారత రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభించారు ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని అన్నారు. నేటి పోటీతత్వం మరియు వేగవంతమైన జీవితంలో, సీనియర్ సిటిజన్ల మద్దతు, ప్రేరణ మరియు మార్గదర్శకత్వం మన యువతరానికి చాలా ముఖ్యమైనవని రాష్ట్రపతి అన్నారు. సీనియర్ సిటిజన్లకు ఉన్న అనుభవాలు మరియు జ్ఞానం యువతరానికి సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతుందన్నారు. వృద్ధులు గతానికి ఒక వారధి లాంటివారని, భవిష్యత్తుకు కూడా మార్గదర్శకులని రాష్ట్రపతి అన్నారు. మన వృద్ధులు తమ వృద్ధాప్యాన్ని గౌరవంగా, చురుగ్గా జీవించేలా చూసుకోవడం ఒక దేశంగా మన సమిష్టి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా సీనియర్ పౌరులకు సాధికారత కల్పిస్తోందని, తద్వారా వారు జీవితంలోని అన్ని అంశాలలో చురుకుగా పాల్గొనవచ్చునన్నారు. వృద్ధుల ఆనందం మరియు శ్రేయస్సు కోసం అందరు పౌరులు తమను తాము అంకితం చేసుకోవాలని, వారి మార్గదర్శకత్వాన్ని విలువైనదిగా పరిగణించాలని మరియు వారి విలువైన సహవాసాన్ని ఆస్వాదించాలని ఆమె కోరారుకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మహిళలు, బాలలు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ రాష్ట్ర కార్యదర్శి ఎ. సూర్యకుమారి ఈ సంధర్భంగా మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో బారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ పోర్టల్ మరియు దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్స్ హోమ్ ల వర్చువల్ ప్రారంభోత్సవం జరిగిందని తెలిపారు. అందులో బాగంగా అనకాపల్లి జిల్లా కసింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ వారిచే నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ హోమ్ ను గౌరవ భారత రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకులు ఎ. రవిప్రకాష్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య, పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ నిర్వాహకురాలు డి.రజని, సెక్రటరీ ఎమ్. సత్యవాణి, మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## అమరావతికి విచ్చేసిన ప్రధానిని
# స్వాగతించిన ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి మే 2 మేజర్ న్యూస్**

అమరావతి రాజధాని పనులను పున ప్రారంభించడానికి వచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి గన్నవరం విమానాశ్రయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమరావతి పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి వచ్చిన గౌరవ ప్రధాని కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన
# మాజీ డిప్యూటీ సీఎం బూడి



**దేవరాపల్లి, మే 2, ( మేజర్ న్యూస్):**

దేవరాపల్లిలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు శుక్రవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న లోపాలను ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూరే బాబురావు, సర్పంచ్ దాడి జగన్, డాక్టర్ సింహాచలం నాయుడు, లలితా నాయుడు, కోరుప్రోలు శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు వెత్సా రమేష్, పసుమర్తి విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను అభినందించిన కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, మే 2, మేజర్ న్యూస్:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అభినందనలు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యా ర్థినులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశంలో జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ కస్తూరిబా పరీక్షల్లో ఉత్తమ ఫలి తాలు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కెజిబివి విద్యాలయాలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో పదవతరగతిఫలితాలలో రెండవ స్థానం, ఇంటర్మీడియెట్ ఫలితాలలో మొదటిస్థానం సాధించడం అభినందనీయమని, వచ్చే సంవత్సరం కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించుటకు ఉపాద్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పంట తెగుళ్లుపై రైతులకు సూచనలు



**దేవరాపల్లి, మే 2, ( మేజర్ న్యూస్ ) :**

మండలంలో సీతంపేట గ్రామం లో అదిరెడ్డి అచ్చం నాయుడు అనే రైతు టీసీజీఎస్ - 1694 వశిష్ఠ అనే వేరుశనగ రకం వేసిన పొలంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మతో కలిసి పర్యటించిన కొండెంపూడి నుండి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ సత్తిబాబులు పంటను పరిశీలించారు. పంట వేసిన దగ్గర నుండి పంట తీసే వరకు పంటను ప్రతి నెలా పరిశీలిస్తు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ తెగుళ్లు వస్తే ఏ మందును పిచికారి చేయాలి అని చెప్పుతూ రావడం వల్ల, అధికారుల సూచనలు, సలహాలను రైతు పాటించడం జరిగింది.

## కొండవెలగాడ పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



**నెల్లిమర్ల, మే 2, మేజర్ న్యూస్:** మండలంలోని కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్ జీవనరాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐఎల్ ఆర్ టెంప్రేచర్ రిజిస్టర్ ను తనిఖీ చేసి వ్యాక్సిన్ నిర్వహణ గురించి ఫార్మాసిస్ట్ కి తగు ఆదేశాలు జారీచేశారు. ఈహెచ్ ఆర్ నమోదు సంఖ్యని పెంచాలని స్టాఫ్ నర్స్ కి ఆదేశించారు. అలాగే మందుల నిల్వగదిని పరిశీలించి యువిన్ పోర్టల్, ఈహెచ్ ఆర్ టెంప్రేచర్ రిజిస్టర్, ఈ ఔషధ యాప్ లపై దృష్టిసారించాలని చెప్పారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సిసి రాజు, వైద్యాధికారులు వై ధనుంజయ్, పివి శిరీష సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజాచార్య, శంకరాచార్యుల జయంతి



**నెల్లిమర్ల, మే 2, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో భగవత్ శ్రీ రామానుజాచార్యస్వామి, జగద్గురువు ఆది శంకరాచార్యుల వారి జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామస్వామి వారి ఆలయంలో అర్చకులు సాయిరామాచార్యులు, నరసింహాచార్యులు రామానుజాచార్యస్వామి వారి విగ్రహానికి పాలు, పెరుగు, తేనె తదితర పంచామృతాలతో అభిషేకం జరిపించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే క్షేత్ర పాలకులు శ్రీ ఉమాసదాశివస్వామి వారి ఆలయంలో ఆది శంకరాచార్యుల వారి జయంతి కార్యక్రమం అర్చకులు మల్లికార్జున శర్మ ఘనంగా నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకం అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు రెట్టింపు ఆదాయం రావాలి




**నెల్లిమర్ల, మే 2, మేజర్ న్యూస్:** రైతులకు రెట్టింపు ఆదాయం రావాలని బ్రెడ్స్ ఎన్జీవో సిఇఒ రామకృష్ణంరాజు పిలుపునిచ్చారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో పది మండలాల ఎఫ్.పి.ఒలు, అకౌంటెంట్లకు క్లస్టర్ బేస్డ్ బిజినెస్ ఆర్గనైజేషన్ (సిబిబిఒ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తాము పండించే పంటలను తామే మార్కెటింగ్ చేసుకొని రెట్టింపు ఆదాయం పొందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి జనరల్ మేనేజర్ కెవివిఆర్ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి రుణ సదుపాయం కావాలన్నా అందించడానికి తమ బ్యాంకు సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎఫ్.పి.ఒలకు ఎదురైన ఇబ్బందులకు పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ కోదండపాణి, డిసిసిబి చీఫ్ మేనేజర్ యు.స్వాతి, మండల వ్యవసాయాధికారి పి.వి.మల్లిఖార్జున్, చార్టెర్డ్ అకౌంటెంట్ ఎస్.సూర్య, ట్రైనర్ ప్రభాకర్, కో–ఆర్డినేటర్ జి.ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి గజరాయిని వలసలో చిన్నారులకు ఆధార్ నమోదు కేంద్రాలు



**బాడంగి, మే 2, మేజర్ న్యూస్:** గ్రామ వార్డు సచివాలయ కమిషనర్ వారి ఆదేశాల మేరకు, ఈ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు మరియు 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు మన మండల పరిధిలోని 0 నుండి 6 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియను నిర్వహించుటకు మండలంలోని గజరాయినివలస మరియు బాడంగి సచివాలయాలలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తల్లి దండ్రులు తమ చిన్నారులను ఆధార్ నమోదు కోసం తీసుకు వచ్చి , దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామ కృష్ణ అన్నారు శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చిన్నారులను ఆధార్ నమోదు చేయించేటప్పుడు, వారి జనన ధ్రువీకరణ పత్రం (జననం సర్టిఫికెట్) ఒరిజినల్ కాపీని తప్పనిసరిగా తీసుకురావాలని డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టబడు తుందని ఇదివరకే తమ పిల్లలకి ఆధార్ నమోదై ఉంటే, ఆ సమా చారం డిజిటల్ అసిస్టెంట్లకు తెలియజేసి, సంబంధిత రికార్డుల్లో నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలన్నారు.

## గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు 4న ప్రవేశ పరీక్ష



**నెల్లిమర్ల, మే 2, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎంజేపీఏపీ సెట్ కు మొత్తం 599 దరఖాస్తులు అందినట్లు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకులాల జిల్లా కన్వీనర్ డాక్టర్ కేబీబీ రావు తెలిపారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఈనెల 4న ఉంటుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నెల్లిమర్ల, గజపతినగరంలోని తమ పాఠశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష ద్వారా నెల్లిమర్ల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ సీట్లు భర్తీ చేస్తామన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని తెలిపారు.




# బెట్టింగులకు పాల్పడుతున్న 11 మంది అరెస్టు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, మే 2, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని శివరాంపురం గ్రామ శివార్లలోని మామిడి తోటలో ఆన్లైను క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న ప్రధాన నిందితులతో సహా 11మందిని అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 2న వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని శివరాంపురం గ్రామ శివార్లలోగల మామిడితోటలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, విచారణ చేయగా, ఐపిఎల్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టయ్యిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ముసిడిపల్లి దివాకర్ (ఎ–1) క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతూ, బెట్టింగులతో నగదు సంపాందించాలనే లక్ష్యంతో బెంగుళూరుకు చెందిన నిరంజన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుండి 'రాధే ఎక్స్ఛేంజ్' అనే బెట్టింగు యాప్ అడ్మిన్ తీసుకొని, యువతను ఆకర్షించేందుకు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం జిల్లాల్లో కమీషను ఇస్తూ ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క ఏజంటును నియమించుకొన్నారన్నారు. ఏజంట్లుగా నియమించినబడిన వ్యక్తులందరూ బెట్టింగు యాప్ను ప్రమోట్ చేస్తూ, యువతను ఆకర్షిస్తూ, వాట్సాప్ ద్వారా లింకులను షేర్ చేస్తూ, ఒక పథకం ప్రకారం బెట్టింగులకు పాల్పడుతున్నారన్నారు. బెట్టింగులకు మరింత విస్తృతం చేయాలనే ఉద్ధేశ్యంతో ముసిడిపల్లి దివాకర్ (ఎ–1), పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన గుండాల నవీన్, ఈదుబిల్లి సంతోష్ లతో కలసి నేషనల్ ఎక్స్ఛేంజ్ అనే మరో బెట్టింగు యాప్ అడ్మిన్ ఐడిని తీసుకొన్నట్లుగా విచారణలో వెల్లడయ్యిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ యాప్లను సుమారు 200మంది యువకులు విజయనగరం, పార్వతీపురం మన్యం మరియు విశాఖపట్నం జిల్లాల్లో వినియోగిస్తూ, బెట్టింగులకు పాల్పడుతున్నట్లుగా గుర్తించామన్నారు. ఈ బెట్టింగులకు పాల్పడుతున్న 11మందిని అరెస్టు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. వారిలో ముసిడిపల్లి దివాకర్ (అడ్మిన్), అంబటి రాంమోహన్ (అడ్మిన్), మహంతి గణేష్ (ఏజంట్), సామిరెడ్డి వాసు (ఏజంట్) కొట్టంగి మోహనరావు (ఏజంట్), మోడడ్ల పైడిరాజు (ఏజంట్), తాటి శంకరరావు (ఏజంట్), గేదెల శ్రీనివాస్ (యూజర్), సీరపు నారాయణరావు (యూజర్), తెర్లి మోహనరావు (యూజర్) ఉన్నారన్నారు. వీరి వద్ద నుండి రూ.14,02,000/–ల నగదు, లెనోవ ల్యాప్ టాప్, ఎపి 05 ఈవై 4567 నంబరు గల కారు, 13 మొబైల్ ఫోన్లును సీజ్ చేసామన్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిరంజన్ రెడ్డి (అడ్మిన్), ఈదురపల్లి సంతోష్ (అడ్మిన్), కార్తీక్ (అడ్మిన్), నవీన్ (అడ్మిన్) కోసం గాలిస్తున్నామన్నారు. ప్రధాన నిందితుడు అయిన ముసిడిపల్లి దివాకర్ ఏజంట్లుకు 3శాతం కమీషను ఇవ్వడంతోపాటు, పోగొట్టుకున్న వ్యక్తుల నగదులో 50శాతం సొమ్మును ఏజంట్లుకు ఇచ్చి. వారిని బెట్టింగు యాప్ ప్రమోట్ చేసేందుకు ప్రోత్సహించేవాడని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ యా ప్ లతో డబ్బులు సంపాదించడం సాధ్యం కాదని, యాప్ నిర్వాహకులు డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతోనే యాప్ లను తయారు చేసి, యువతను ఆకర్షిస్తారన్నారు. జీవితాలను నాశనం చేసే ఆన్లైన్ బెట్టింగుల జోలికి పోవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. ఆన్లైను క్రికెట్ బెట్టింగు ముఠాను గుట్టురట్టు చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్, బొబ్బిలి ఎస్ఐ ఆర్.రమేష్, కానిస్టేబుళ్ళు ఎన్.సత్యన్నారాయణ, పి.సతీష్ కుమార్. కే. ఎర్రం నాయుడు, పి.అప్పారావులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్, ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు.




# అగ్నికి పేదరాలి ఇల్లు దగ్ధం



కొత్తూరు మే02 (మేజర్ న్యూస్ ) అగ్ని ప్రమాదం లో పేదరాలు సర్వస్వం కాలి బూడిదైంది. కట్టుబట్టలతో నిలువ నీడ లేక నిరాశ్రయురాలైంది. మండల కేంద్రమైన కొత్తూరు పంచాయతీ కొత్తపేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో కోగాన పద్మ పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో సర్వస్వం కాలిపోగా, కట్టు బట్టలతో నిరాశ్రయులయ్యారు. ప్రమాదం ఎలా జరిగిందో తెలియలేదు. పూరిల్లు లో నివాసం ఉండడం వల్ల ఇంటికి రేకులు వేయాలని సమకూర్చు కొన్న నగదు మంటల్లో కాలి బూడిదైంది. కనీసం కట్టుకొన్న బట్టలు బయటకు తీయాలన్న అవకాశం లేదని కుటుంబీకులు చెబుతున్నారు. ఐదారేళ్ళ క్రిందట భర్త లక్ష్మణరావు అనారోగ్యం తో చనిపోయాడు. పద్మకు ముగ్గురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె కు వివాహం జరిగింది. మిగిలిన వారు పెండ్లి వయస్సు వచ్చింది. పిల్లలు షాపుల్లో పనిచేస్తున్నారు. కూలి పనులు చేసుకొని పద్మ జీవనం సాగిస్తుండగా జరిగిన అగ్ని ప్రమాదం లో సర్వస్వం కాలిపోయింది. కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు కుటుంబీ కుల్ని పరామర్శించి ఓదార్చారు. ఒక బియ్యం పేకెట్, 10 వేల రూపాయలు బాదితులకు అందజేశారు. అన్ని విధాల ఆదు కొంటామని హామీ ఇచ్చారు. అదేవిదంగా గోగుల చిట్టిబాబు తన వంతు సహాయం గా ఒక బియ్యం పేకెట్, కూరలు, నిత్యావసర సరకులు అందజేశారు.

## ఈనెల 12 నుంచి
# 20 వరుకు ఇంటర్ పరీక్షలు

**పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలి-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం,మే,02, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో శుక్రవారం జూం కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలన్నారు. మే 12 నుండి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో 56 పరీక్ష కేంద్రాల్లో వొకేషనల్, జనరల్ గ్రూపుల నుండి 21,571 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉదయం 9 నుండి 12 వరకు జరుగుతాయని, సెకండ్ ఇయర్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు జరుతాయని వివరించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఏ విధమైన అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడ బస్సులు నడపాలని, విద్యుత్ అంతరాయం లేకుండా, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు అధికారులు తమ తమ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు సెల్ ఫోన్లు వాడరాదన్నారు. ఆర్ఐఓ దుర్గారావు ఇంటర్మీడియట్ పరీక్షలు పై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి ఆర్. సురేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వైద్య శాఖ అధికారి, విద్యుత్, ఆయా శాఖల అధికారులు, సంబంధిత పరీక్షల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘంలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**పలాస మున్సిపల్ కమిషనర్ ను కోరిన వైసీపీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి.**



పలాస,మే 02,మేజర్ న్యూస్.:పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో వివిధ వార్డులో ఉన్న ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి.ఆనందరావు,మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి.సంతోష్ కుమార్ కోరారు.ఈ మేరకు పలాస లో గల పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం మునిసిపల్ కమీషనర్ నడిపేన.రామారావు కు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో గల వివిధ వార్డుల పరిధిలో డ్రైనేజీ ల్లో ను,రోడ్లు ప్రక్కన చెత్త పెరుకుపోవడం వలన దుర్గంధం వ్యాప్తిచెంది మరియు దోమలు వృద్ధి చెంది అవి ప్రజలకు కుట్టడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని,వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజల రాక,పోకల సమయంలో ముఖ్యంగా పిల్లలు పాఠశాలలకు వెళ్ళేటప్పుడు మరియు వచ్చే సమయంలో వెంబడిస్తూ గాయ పరుస్తున్నాయని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు వినియోగం విరివిగా జరుగుతుందని,ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన తరువాత ఎక్కడకక్కడ పడివేయడం వలన ప్లాస్టిక్ కవర్లు నేలపైన పేరుకుపోయి భూమిలోకి నీరు ఇంక కుండా అడ్డంకిగా మారుతున్నాయని, అంతేకాకుండా వాటి వల్ల పర్యావరణకు ముప్పు వాటిల్లుతుందని కనుక తక్షణమే పై సమస్యలు పైన సరైన చర్యలు తీసుకొని ప్రజారోగ్యం కాపాడాలని కోరారు.ఇందుకు కమీషనర్ రామారావు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బగాది.సింహాచలం,నెయ్యల.శివ,తలగాన కిషోర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక నైరా వ్యవసాయ కళాశాల లో మెగా రక్తదాన శిబిరం



శ్రీకాకుళం, మే 02, మేజర్ న్యూస్:

వ్యవసాయ కళాశాల నైరా ఆధ్వర్యంలో జాతీయా సేవా పథకం లో భాగంగా, ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఈరోజు మెగా రక్తదాన శిబిరం కాలేజీ అసోసియేట్ డీన్ భరత లక్ష్మి చేతుల మీదుగా ఘణంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 90 మంది %చీూ% వాలంటీర్స్ పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేసారు.ఈ సందర్భంగా కళాశాల డీన్ మాట్లాడుతూ రక్త దానం వలన ఆరోగ్యం మేరుగవడమే కాక ప్రాణాపాయ స్థితి లో ఉన్నవాల్లకు సహాయం చేసిన భాగ్యం కలుగుతుంది అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి అని చెప్పారు.కాలేజ్ స్టాఫ్ అయిన %ణతీ. ఎ%. శ్రీనివాస్ రావు, అగ్రికల్చర్ స్టాటిస్టిక్స్ ప్రొఫెసర్ అండ్ యూనివర్సిటీ హెడ్, %ణతీ.ా%. సూర్యనారాయణ, జనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ ప్రొఫెసర్ అండ్ హెడ్ కూడా చురుకుగా పాల్గొని రక్త దానం చేసారు.రక్త దానం అనంతరం దాతలకు కళాశాల అసోసియేట్ డీన్ అభినందించి ప్రశంస పత్రం మరియు పతకాలను అందించారు.ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ %ూ%. జగన్ మోహనరావు , జాతీయ యువజన అవార్డు గ్రహీత %ూ%. చైతన్య , వ్యవసాయ కళాశాల నైరా %చీూ% ఆఫీసర్స్ %ణతీ. ా%. గోవిందరావు, %ణతీ. దీ%. స్పందన మరియు కళాశాల ప్రొఫెసర్లు, %చీూ% వాలంటీర్స్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

ఆమదాలవలస రూరల్, మే 2, మేజర్ న్యూస్

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.వి రమణ అన్నారు. ఆమదాలవలస మండలం చీమలవలసలో కిషోర్ వికాస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు శిక్షణా కార్యక్రమంలో భాగంగాకిషోరి వికాస్ కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు వారి వయస్సును ఆధారంగా తీసుకొని పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, యోగ అంటే అంశాలపై తగిన శిక్షణను అందజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ అనురాధ, గ్రామ మహిళా కార్యదర్శి అలేఖ్య, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయం లో విగ్రహాలు ధ్వంశం”

కొత్తూరు ఏప్రిల్ 02(మేజర్ న్యూస్) శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయితీ నేతాజీ నగర్ కాలనీ గల రామాలయం లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రాముడు, సీత, ఆంజనేయుడు విగ్రహాలను ధ్వంశం చేశారు. ఉదయం గుడికి భక్తులు వెళ్లి చూసేసరికి విగ్రహ మూర్తులు చేతులు కాళ్ళు, ఆంజనేయుని విగ్రహం తోక విరగొట్టి నేల పడిఉన్నాయి. ఈ సంఘటన జరిగిన సమాచారం మండలంలో దావానలంగా వ్యాప్తి చెందడం తో విశ్వహిందూ పరిషత్ , భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం నాయకులు, కొత్తూరు, నేతాజీ నగర్ కాలనీ కి చెందిన యువకులు ఆందోళన చేపట్టారు. తెలుగుదేశం పార్టీ కి చెందిన నేతలు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, యల్ లక్ష్మీనారాయణ నాయుడు (తాతబాబు)బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, బీజేపీ సీనియర్ నేత వలురౌతు ప్రసాదరావు,మహిళా నేత కాపల దమయంతి, సమరసత సేవాసంస్థ జిల్లా కార్యక్రమం దర్శి బృందావతి, ఆర్ ఆర్ యస్



యస్ నేత పొగిరి రవి తదితర యువకులు సంఘటను ఖండిస్తూ ఆందోళన చేపట్టారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఊరేగింపు నిర్వహించి పోలీస్ స్టేషన్ చేరుకొని బాధ్యులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి రామారావు కు పిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని తులసీ వర ప్రసాదరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావుని కోరారు.

## కిషోర్ వికాస్ లక్ష్యాలను సాధిద్దాం



**మెరకముడిదాం మే 2 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలంలో గర్భాంలో గల ఆరు అంగన్వాడీ కేంద్రాలలో పర్యవేక్షకురాలు టి. శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం వేసవి కిషోర్ వికాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ ముందుగా ఏర్పాటు చేసిన 11 నుండి 18 ఏళ్ల వయసు గల కిషోర్ బాలికల గ్రూపులకు కిషోర్ వికాసం యొక్క నిర్దిష్ట లక్ష్యాలను తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యాలను తెలియచేస్తూ ఒకరికి ఒకరి పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. మే 2 నుండి జూన్ 10 వరకు ప్రతి మంగళ శుక్రవారాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళా సంరక్షణా కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వి.ఓ.ఏ సమావేశాల్లో చెప్పిన విషయాన్ని తూ చ తప్పక పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కే రాజేశ్వరి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు పద్మ, శైలజ, చిన్నతల్లి, ఉమ, భారత మాత తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన



**విజయనగరం కార్పోరేషన్, మే 2, మేజర్ న్యూస్:** క్షేత్రస్థాయి పర్యటన భాగంగా ఈరోజు విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య దాసన్నపేట, కోట, బాలాజీ జంక్షన్, ఆర్ టి సి కాంప్లెక్స్, మయూరి జంక్షన్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. పారిశుద్ధ్య విధానాన్ని పరిశీలించారు. దాసన్నపేట వద్ద కాలువ లో నీటి ప్రవాహం నిలిచిపోడాన్ని గమనించి సమస్య పరిష్కారానికి తక్షణమే చొరవ చూపాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం అన్నా క్యాంటీన్ వద్దకు చేరుకొని అక్కడ పరిస్థితులను గమనించారు. ఆహారం ఏ విధంగా ఉందని, పరిసరాల పరిశుభ్రత సంతృప్తికరంగా ఉందా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ఆకాల వర్షానికి కొన్ని ప్రాంతాలలో చెట్లు నేలకొరిగాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించి వేయడం జరిగిందన్నారు. కాలువలలో ఎక్కడా నీరు నిలవ లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. ప్రజా సహకారంతో మెరుగైన పారిశుధ్య విధానానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు.

## 150 గజాల వరకూ ఉచిత రిజిస్ట్రేషన్ : తహశీల్దార్



**నెల్లిమర్ల, మే 2, మేజర్ న్యూస్:** అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్ధీకరణ చర్యల్లో భాగంగా 150 చదరపు గజాల వరకూ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తహశీల్దార్ బి సుదర్శన రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెవెన్యూ, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ఉత్తర్వులిచ్చారని తెలిపారు. 151 నుంచి 300 గజాల వరకూ రిజిస్ట్రేషన్ బేసిక్ విలువలో 15శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50శాతం చెల్లించాలని ఆయన తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందని వెల్లడించారు.

# ప్రజల రాజు పీవీజీ

(నేడు జయంతి సందర్భంగా...) రాజ వంశం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన పూసపాటి విజయరామ గజపతి, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజకీయాలను అత్యంతగా ప్రభావితం చేశారు. సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీల నేతగా పలు నియోజకవర్గాల నుంచి ఆయనకు అభిమానులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉండేవారు. రాజకీయాల్లో విలువలకు సాక్ష్యంగా నిలిచిన పీవీజీ రాజు 1924 మే 2వ తేదీన విజయనగరంలో జన్మించారు. విశాఖ సెయింట్ అలోయిసిస్ లో ప్రాథమిక విద్య, బెంగుళూరు సెంట్రల్ కళాశాల, మద్రాస్ ప్రెసిడెన్సి కళాశాల, కొలంబియా విశ్వవిద్యాలయంలలో ఉన్నత విద్యను అభ్యసించారు. 1952లో తొలిసారి సోషలిస్టు పార్టీ తరుపున ఉమ్మడి మద్రాసు శాసనసభకు విజయనగరం నుంచి ఎన్నికయ్యారు. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి ప్రజాసోషలిస్టు పార్టీ తరుపున విజయనగరం నుంచే 1953 ఉప ఎన్నికలో గెలుపొందారు. 1955లో ఆంధ్ర రాష్ట్రనికి జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కూడా ప్రజాసోషలిస్టు పార్టీ తరుపున తిరిగి అక్కడ నుంచే ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు ఎన్నికై హాట్రిక్ విజయం సాధించారు. అయితే ఎం.ఎల్.ఎ. పదవికి రాజీనామా చేసి దేశ రెండో లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశారు. 1957లో విశాఖ నుంచి లోక్ సభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ఆహ్వానం రావడంతో ఎం.పి. పదవికి రాజీనామా చేసి 1960లో భీమిలి నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసి శాసనసభ్యునిగా



ఎన్నికయ్యారు. ఈ సమయంలో 1960 ఉప ఎన్నికతో పాటు 1962లో పార్లమెంటుకు జరిగిన జనరల్ ఎన్నికలలో ఆయన సోదరుడు పి. విజయానంద్ విశాఖ లోక్ సభ సభ్యునిగా వ్యవహరించారు. మరోవైపు పీవీజీ, 1960, 1962, 1967 ల్లోనూ భీమిలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంఎల్ఏగా గెలుపొందారు. ఇది శాసనసభ ఎన్నికలలో ఆయన సాధించిన డబుల్ హాట్రిక్ రికార్డు. ఈ సమయంలో...దామోదరం సంజీవయ్య, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి కేబినెట్ లలో ఆరోగ్య, విద్యా శాఖల మంత్రిగా దశాబ్దకాలంకు పైగా వ్యవహరించారు. విధి వక్రీక రించి రోడ్డు ప్రమాదంకు గురై కొన్ని ఏళ్ళు పాటు కోమాలో ఉండి పోయారు. పట్టు వదలని విక్రమార్కుడు లా తిరిగి రాజకీయాల్లోకి వచ్చి 1971లో విశాఖ నుంచి లోక్ సభ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. 1977 కాంగ్రెస్, 1980ల్లో కాంగ్రెస్(ఐ) పార్టీల తరుపున బొబ్బిలి లోక్ సభ సభ్యునిగా సేవలందించారు. శ్రీకాకుళం జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాలకు లోక్ సభ సభ్యునిగా ఆ సమయంలో ప్రాతినిధ్యం వహించారు.

ఇందిరా గాంధీ కేబినెట్ లో కేంద్ర మంత్రిగా కూడా వ్యవహరించారు. 1958 నవంబర్ లో తన తండ్రి మహారాజా అలక్ నారాయణ గజపతి పేరుతో మాన్సస్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎన్నో విద్యాసంస్థలను పీవీజీ నెలకొల్పారు. ఉమ్మడి ఏపీలో తొలి సైనిక స్కూల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి తన కోరుకొండ ప్యాలస్ ను విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధికి భూదానం చేసి ఇతోధికంగా తోడ్పాటు అందించారు. 1972లో ఏయూ డి.లిట్. గౌరవ డాక్టరేట్ తో పీవీజీ ను సత్కరించింది. అనేక దేవాలయాలు, సేవాసంస్థలకు, క్రీడా సంస్థలకు ట్రస్టీగా ఉంటూ 'ప్రజలరాజు'గా పేరుగాంచారు. 1984 నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చిన పీవీజీ 1995 నవంబర్ 13వ తేదీన పరమపదించారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ పీవీజీ కుమారులు ఆనందగజపతిరాజు, అశోక్ గజపతిరాజులు పలుమార్లు లోక్ సభకు, శాసనసభలకు ఎన్నిక కావడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా కూడా వ్యవహరించారు.

**జి.లీలా వర ప్రసాదరావు**

## కిషోరి వికాసం కార్యక్రమంతో బాలికల సాధికారత



**బాడంగి, మే 2, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని "కిషోరి వికాసం (కౌమార బాలికల సాధికారత)" కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది అని ఆ లక్ష్యాలను అమలు చేయడం ద్వారా బాలికల భద్రత మరియు శక్తివంతమైన ఎదుగుదల లక్ష్యంగా కొనసాగుతుందని బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కె. రాజ్యలక్ష్మి అన్నారు శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో బాడంగి అంగన్వాడి కేంద్రాల్లో దీనిపై 11 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం మే 2 నుండి జూన్ 10 వరకూ మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు విద్యా యుక్తప్రాముఖ్యత,సంపూర్ణ ఆరోగ్యం,హైజీన్ శుభ్రత పై అవగాహన,పౌష్టికాహారం,మానవ అక్రమ రవాణాపై చైతన్యం,ఫోక్స్ చట్టం పై అవగాహన,బాల్య వివాహాల నివారణ,ఆత్మరక్షణ పాఠాలు,యోగా మరియు జీవనశైలి పై అవగాహన,సైబర్ మరియు ఆన్‌లైన్ భద్రత,ఆర్థిక నిర్వాహణ నైపుణ్యాలు, పై సిడిపిఓ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం ద్వారా బాలికలు శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక పరంగా శక్తివంతంగా ఎదగడానికి దోహదపడుతుందని ఆమె అన్నారు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు సహాయం అవసరమైతే, 1098 (చైల్డ్ హెల్ప్ లైన్), 181 (మహిళ హెల్ప్ లైన్), 112 (అత్యవసర సేవలు) నంబర్లకు సంప్రదించవచ్చు అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె గౌరమ్మ, మహిళా పోలీస్, ఏఎన్ఎం,అంగన్వాడి వర్కర్స్ సిహెచ్ రమణమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాల్లో ప్రాణ నష్టం జరగకుండా
# జాగ్రత్తలు పాటించాలి



**మక్కువ, మే 2,(మేజర్ న్యూస్):** ప్రకృతి వైపరీత్యాలలో ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వివరించింది . రాష్ట్ర ప్రభుత్వం , పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రకృతి వైపరీత్యాల్లో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, ఏ రకమైన నియమాలను పాటించాలి అనే కార్యక్రమాలపై విపత్తు నిర్వహణ బృందం శుక్రవారం మండలంలోని వెంకటభైరిపురం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా వరదలు సంభవించినపుడు, ప్రవాహం ఉధృతి అమాంతంగా పెరుగుతుంటే ఏవిధమైన చర్యలు చేపట్టాలి అనే కార్యక్రమాన్ని మక్కువ, సీతానగరం మండలాల మధ్యలో నున్న చెక్ డ్యామ్ వద్ద నీటిలో ప్రాక్టికల్ గా ఎలా చేయాలో చేసి చూపించడం జరిగింది. అనంతరం వెంకటభైరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన్యం జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి టి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఫైర్ బ్రిగేడియర్ పెట్టి ఆపరేషన్ ఎలా చేయాలో, భూకంపాలు వచ్చేటప్పుడు ఏ రకంగా ప్రజలను రక్షించాలో చేసి చూపించడం జరిగింది. అలాగే గ్యాస్ ఆకస్మికంగా గ్యాస్ దిమ్మమంటలకు ఆహుతి ఔతుంటే ఏ రకంగా దాన్ని అదుపు చేయాలో అనే కార్యక్రమాన్ని గ్రామస్తులందరిలో ఆకట్టుకునే విధంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు పోలీస్, ఫైర్, రెవిన్యూ, ఇరిగేషన్, మెడికల్, పంచాయతీరాజ్, మత్స్య శాఖాధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు..

### ములగాడ - గాజువాక

# రహదారి మూసివేత





**విశాఖపట్నం, మే 2, మేజర్ న్యూస్:** ఎల్.పి.జి. పైపు లైన్ పనులు చేపట్టినందున పీ.సీ.ఆర్. వద్ద ట్రాఫిక్ మళ్లించింది. పోర్టు కనెక్టివిటీ రోడ్డు (పీ సీ ఆర్) నుంచి ములగాడ మీదుగా గాజువాక వెళ్లే రహదారి ని తాత్కాలికంగా మూసివేసింది. ప్రత్యామ్నాయ మార్గాలకు సంబంధించి సూచి బోర్డులను పి.సి.ఆర్. సర్కిల్ వద్ద ఏర్పాటు చేసింది. అయిదవ తేదీ ఉదయం వరకు ఈ ట్రాఫిక్ మళ్ళీ ఉంటుందని గెయిల్ (ఇండియా) లిమిటెడ్ డీ.జి.ఎం. స్టీఫెన్ పట్టా తెలిపారు.

## కమిషనర్ తీరుపై కౌన్సిలర్లు ధ్వజం



**నెల్లిమర్ల, మే 2, మేజర్ న్యూస్:** నగరపంచాయతీలో కౌన్సిల్ నే సుప్రీం అని ఏ నిర్ణయం తీసుకున్నా సమాచారం ఇవ్వాలని సభ్యులు కమిషనర్ ఎ తారక్ నాథ్ పై ధ్వజమెత్తారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయంలో కౌన్సిలర్లు, నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, నాయకులు లెంక అప్పలనాయుడు, కమిషనర్ తీరుపై విరుచుకు పడ్డారు. కమిషనర్ కౌన్సిల్ దృష్టిలో పెట్టకుండా కాలువలపై ఆక్రమణలు తొలగిస్తామని ఏవిధంగా విలేకరుల సమావేశంలో తెలియజేస్తారని ప్రశ్నించారు. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు దృష్టిలో పెట్టకుండా కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవచ్చా అన్నారు. నగరపంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై దృష్టి సారించాలని హితవు పలికారు. పారిశుధ్య పనులకు తాము వ్యతిరేకం కాదని, కాలువపై ఆక్రమణల తొలగింపు కష్టతరమైందని చెప్పారు. నగరపంచాయతీలో తాగునీరు లేక అల్లాడిపోతున్నారని ముందు ఈ సమస్య పరిష్కరించాలని కౌన్సిలర్ బూర సుజాత, నాయకుల చిక్కాల రవి కుమార్ నిలదీశారు. సమావేశంలో చైర్ పర్సన్ బంగారు సరోజినితో పాటు కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, కింతాడ కళావతి, చిక్కాల సంతోష్ కుమార్ పాల్గొన్నారు. కౌన్సిల్ దెబ్బకు ఆక్రమణలు తొలగింపుపై కమిషనర్ యూటర్న్ నగరపంచాయతీలో ప్రధాన కాలువపై ఆక్రమణల తొలగింపుపై కమిషనర్ ఎ తారక్ నాథ్ యూటర్న్ తీసుకున్నారు. కాలువుపై ఆక్రమణలు తొలగిస్తామని బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిషనర్ తెలియజేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కౌన్సిల్ దృష్టిలో పెట్టకుండా ఆక్రమణలు ఎలా తొలగిస్తారని కౌన్సిలర్లు ప్రశ్నించడంతో కమిషనర్ మాట మార్చారు. ఆక్రమణలు తొలగించబోమని, కేవలం కాలువులపై పలకలు తీసి పూడికలు తీస్తామని కమిషనర్ చెప్పారు. పలకులు డామేజ్ కాకుండా అమర్చుతామని తెలిపారు. నగరపంచాయతీలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే కౌన్సిలర్లు లేవనెత్తిన సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.

## 100 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కుకు మంత్రి మంజూరు: ఎమ్మెల్యే బేబి నాయన



**బొబ్బిలి, మే 2: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గంలో 100 ఎకరాల ఎమ్ఎస్ఎమ్ఈ పార్కు ఏర్పాటు కు మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అంగీకరించారని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు శుక్రవారం దర్బారు హాలులో ఏపిఐఐసి జోనల్ మేనేజర్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం, కొట్టక్కిలో 100 ఎకరాల ఎమ్ఎస్ఎమ్ఈ పార్కును మంజూరు చేసారని చెప్పారు. ఈ మేరకు గౌరవ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాసరావు ఈ విషయాన్ని గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)కి ఏపిఐఐసి జోనల్ మేనేజర్ తెలియజేశారు. విజయనగరం జిల్లా కి సంబంధించి పలు నియోజకవర్గాలలో సుమారు 275 ఎకరాలలో ఈ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా బొబ్బిలి నియోజకవర్గంలో కొట్టక్కి వద్ద 100 ఎకరాలలో ఎమ్ఎస్ఎమ్ఈ పార్కును నిర్మించాలని గౌరవ మంత్రి సూచించినట్లు తెలిపారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నియామకం



**గరుగుబిల్లి, మే 2, మేజర్ న్యూస్:** మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన మండల పార్టీ కమిటీని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈమేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీని నియ మించడం జరిగిందని మండల వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు వెల్లడిం చారు. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా ముదిలి గౌరునాయు డుతో పాటు,గులిపల్లి శ్రీనివాసరావు లను అధిష్టానం నియమించడం జరిగిందని పేర్కొ న్నారు.అదేవిధంగా ప్రధాన కార్య దర్శులుగా గుంట్రేడ్డి సత్యనా రాయణ, వాకాడ కురిమి నాయుడు, అల్లు లక్ష్మీనారాయణ, మర డాన వెంకటనాయుడులను వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించడం జరిగిందని అచ్యుతరావు తెలిపారు. కార్యదర్శులుగా అశోక్ కుమార్ బ్రహ్మ,రౌతు రామి నాయుడు, గొట్టాపు సత్యనారాయ ణ,ఆవాల కన్నయ్యలను నియమిం చారన్నారు. ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా పి సాయిరాం, చింతల ఉమామహేశ్వరరావు,దాసరి శ్రీనివాసరావు, బూరి రమేష్ నాయుడు, గంట సింహాచలంనాయుడు, ఎన్ చిన్నా రావు, మర్రాపు కృష్ణమూర్తిలను నియమించారని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నూతనంగా నియమించిన మండల కమిటీ ఆధ్వ ర్యంలో మండలంలో వైసీపీని మరింత బలోపేతం చేయనున్నామని పేర్కొన్నారు.

## పకృతి విపత్తులపై అవగాహన

**సీతానగరం మే 2 మేజర్ న్యూస్:** ప్రకృతి విపత్తులు పై ప్రజలు అవగాహన కలిగి వుండాలని సిఐ గోవింద రావు అన్నారు మండలం లోని కొత్త వలస ఆనకట్ట . వద్ద శుక్రవారం పకృతి విపత్తులైన భూకం పాలు, పేను తూపానులు, వరదలు, వచ్చే టప్పుడు సురక్ష ప్రాంతాలు వెళ్ళుటకు పరికరాలు అవగాహన కల్పించారు. మెక్ రిలిహస్ పరికరాలు చూపించి సురక్ష ప్రాంతాలు వెళ్ళేం దుకు, రక్షించందుకు,వాటి వినియోగం పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జే ప్రసన్న కూమార్, ఇంచార్జి ఎస్ఐ నీల కంఠం పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ కాశీ విశ్వనాథేశ్వర విగ్రహా ప్రతిష్ట



**సీతానగరం మే 2 మేజర్ న్యూస్:** మండలంలో ఇప్పలవలస గ్రామ స్మశానవాటికలో శ్రీ కాశీ విశ్వనాథేశ్వర విగ్రాహాని గ్రామ చెందిన డోకల భాస్కర్ రావు. ప్రతిష్ట చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా భార్య చిన్నతల్లి జ్ఞాపకార్థం ఈ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశాను అని ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి నాకు సహకరించిన నా కుటుంబ సభ్యులకు, ఇంతటి అవకాశం కలిపించిన ఆ శివయ్యకు ఎల్లపుడు సేవ చేస్తానని తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం..బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది



**గరుగుబిల్లి,మే 2, మేజర్ న్యూస్:** కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోరి వికాసం సమ్మర్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ వర్కర్లు, వైద్య సిబ్బంది,ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా మండల కేంద్రంలోని ప్రధాని వీధితో పాటు,ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుంచి 18 సంవత్స రాలు బాలికలకు విద్య ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వావలంబనను మెరు గు పరచడమే ఈకార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొ న్నారు.గరుగుబిల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లా డుతూ కిషోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, అదేవిధంగా ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికార దిశగా వేసే అడుగులకు చేయూతను ఇద్దామని పేర్కొన్నారు.రక్తహీనత నివారణే ధ్యేయంగా గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి సచివాల యం మహిళా సంరక్షణ అధికారి గొర్లి భవాని, ఏ ఎన్ ఎం బోను శ్రీదేవి ,అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి పాల్గొన్నారు.

## కిషోరి వికాసం కార్యక్రమంతో బాలికల భద్రత ఎదుగుదల



**బాడంగి, మే 2 (మేజర్ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “కిషోరి వికాసం (కౌమార బాలికల సాధికారత)” కార్యక్రమంతో బాలికల భద్రత మరియు శక్తి వంతమైన ఎదుగుదల ఉంటుందని వాడాడ అంగన్వాడీ ప్రాజెక్టు సూపర్వైజర్ శ్రీదేవి నేతృత్వంలో శుక్రవారం వాడాడ సచివాలయంలో 11నుండి18 సంవత్సరాల బాలికలకు ఈ కార్యక్రమంపై ఆమె అవగాహన కల్పించారు ఇందులో విద్యా ప్రాముఖ్యత, ఆరోగ్యం, హైజీన్, పౌష్టికాహారం, బాల్య వివాహాల నివారణ, మానవ అక్రమ రవాణాపై చైతన్యం, ఫోక్స్ చట్టం అవగాహన, సైబర్ భద్రత, ఆత్మరక్షణ పాఠాలు, యోగా, జీవనశైలి, ఆర్థిక నిర్వాహణ నైపుణ్యాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం బాలికల శారీరక, మానసిక, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని శ్రీదేవి తెలిపారు, ఎమర్జెన్సీ సహాయం కోసం 1098 (చైల్డ్ లైన్), 181 (మహిళా హెల్ప్ లైన్), 112 (అత్యవసర సేవలు) నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 2 (మేజర్ న్యూస్:** అమరావతిలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభలో కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం, అమరావతిని రాష్ట్ర రాజధానిగా అన్ని విధాల అభివృద్ధి చేయడం ఆనందంగా ఉందన్నారు.

## ప్రభుత్వం ఇచ్చే రుణాలకు షరతులు కుదించాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 2 మేజర్ న్యూస్:** వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా ఇచ్చే రుణాలకు షరతులు తగ్గించాలని శుక్రవారం విజయనగరంలోని అంబేద్కర్ భవన్లో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీవీ దుర్గారావు మాట్లాడుతూ, నేడు నాయి బ్రాహ్మణులు అనేక ఇబ్బందులతో బాధపడుతున్నారని, వారికి ప్రభుత్వం అందించే రుణాలు సిబిల్ స్కోర్ పేరుతో బ్యాంకులు నిరాకరిస్తున్నాయని అన్నారు. వృత్తిదారులు ప్రైవేట్ ఫైనాన్స్లో ఆన్లైన్ ఫైనాన్స్ లు గోల్డ్ లోన్లు తీసుకొని ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ ద్వారా అందిస్తానన్న రుణాలు అందరికి అందడం లేదని, అదేవిధంగా ట్రైనింగ్ పొందిన వారికి ఇస్తానన్న లక్ష నుండి మూడు లక్షల వరకు రుణాలు ఎవరికి అందులేదన్నారు. స్టైపండ్,టూల్ కిట్స్ కూడా ఇవ్వలేదని, వాటినీ వెంటనే ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా ముద్ర రుణాలకు ఎలాంటి షూరిటి లేకపోయినా బ్యాంకు వారు పొదుపు గ్రూపుల వారికే ఇస్తానని చెప్పి ప్రభుత్వ లక్ష్యాన్ని గండి కొడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అందరికీ రుణాలు అందిస్తామన్నారనీ, ఆ ప్రకటన వల్ల అనేకమంది వృత్తిదారులు ఆన్లైన్ చేసుకున్నా రుణాలు మాత్రం రాజకీయ నాయకుల సిఫార్సుల ద్వారానే ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ రుణాలన్నీ అన్నిటికీ షరతులు తగ్గించి అర్హులైన అందరికీ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు సత్యనారాయణ, సన్నీ బాబు, త్రినాథ్, సంతోష్, వినయ్ బాబు, ఎస్కే బాషా పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: ఎస్పీ మాధవ్‌రెడ్డి



**పార్వతీపురం, మే 2, మేజర్ న్యూస్ :** పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, సమస్యల పట్ల సాను కూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీనిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, మే 02న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,,సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించినారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) సంబధిత ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి, పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బేబీ నాయన



**సీతానగరం మే 2 మేజర్ న్యూస్:** పార్వతిపురం జిల్లా విశాలాంధ్ర స్టాప్ రిపోర్టర్ మంతెన రమేష్ కుమార్తె మానస వివాహ గత నెల 16వ తేదీన విశాఖ పట్నంలో నిర్వహించగా అదే సమయంలో బొబ్బిలి ఎమ్మెల్యే సుజయ్ కృష్ణ రంగారావు బిజీగా ఉండడంతో ఆయన శుక్రవారం నాడు సీతానగరంలో ఉన్న రమేష్ నివాసానికి వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు కంకణ పల్లి అరవింద్. సాల హరిబాబు. మాజీ ఎంపీటీసీ శ్రీను. మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ బుడితి శ్రీధర్. ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రెసిడెంట్ విశేశ్వర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 4న రావుపల్లిలో 'ఉచిత మెగా వైద్య శిబిరం'



**గరుగుబిల్లి, మే 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 4వ తేదీన ఉచిత మెగా వైద్య శిబి రమును నిర్వహిస్తున్నారు. ఉచిత మెగా వైద్య శిబిరమును గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కార్డి యాలజిస్ట్ అయిన డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహిస్తు న్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు జీర్ణకోశ సంబంధిత సమ స్యలు, సాధారణ శస్త్ర చికిత్సలు, గుండె సంబంధిత సమస్యలు, ఎముకల సమస్యలు, తదితర వ్యాధులకు సంబంధించి తనిఖీలు నిర్వహించనున్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్, డాక్టర్ గుల్ల రామ్ నరేష్ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈసంద ర్భంగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ మాట్లా డుతూ ఇంతకు ముందు ఏదైనా అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకుంటే అందుకు సంబంధించిన పూర్వ వివరాలను మెగా వైద్య శిబిరముకు వచ్చేసమయంలో తీసుకు రావాలని కోరారు.




## ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ విడుదల చేయాలి




**పార్వతీపురం, మే 3, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఏజెన్సీ ఐటిడిఎల పరిధిలో 766 పోస్టుల్లో ఆదివాసులకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమేనని ఇది చాలా అన్యాయమని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి క. రామస్వామి అన్నారు. ఆదివాసీలకు ప్రత్యేక డిస్సీ, ఉద్యోగ అవకాశాల్లో వంద శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన రాష్ట్ర కమిటీ మన్యం బంద్ పిలుపులో భాగంగా పార్వతీపురం కలెక్టరేట్ వద్ద గిరిజన, ప్రజా సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కె.రామస్వామి మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అమలు చేయడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 94% నివాసం ఉన్న గిరిజనులకు 6 శాతం ఉద్యోగాలు, 6 శాతం నివాసం ఉన్న గిరిజనేతరులకు 94 శాతం ఉద్యోగాలు కేటాయించడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదనీ అన్నారు. జి.ఓ నెం 3 వలన ఆదివాసీ యువతకు 100% ఉద్యోగ కల్పన హక్కు కల్పించిందని, జి.ఓ నెం 3 రద్దుతో ఆదివాసీల ఉద్యోగ అవకాశాలు అందక ఆదివాసీలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో 400 పోస్టులకు గాను ఆదివాసీలకు కేటాయించింది. 24 పోస్టులు మాత్రమేనని, రంపచోడవరం, చింతూరు, కె.ఆర్.పురం, ఐటిడిఎ పరిధిలో 1035 పోస్టులకు గాను ఆదివాసీలకు కేటాయించింది 61 పోస్టులేనని, పార్వతీపురం, సీతంపేట, ఐటిడిఎ పరిధిలో గల ఆదివాసీలకు దక్కింది 10 పోస్టులేనని ఈ విధంగా కోతలు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి ఆదివాసీలను దగా, మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తానని ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించారని, ఈ చర్య వలన గిరిజనుల మనుగడకే తీవ్ర ద్రోహం చేకూరుస్తుందని వాపోయారు. కావున, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి విడుదల చేసిన డీఎస్సీ ప్రకటనలో సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, ఆదివాసి స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇవ్వాలని, నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని, ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు మెగా డీఎస్సి నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు పి.రాము, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, జిల్లా కోశాధికారి గొర్లి.వెంకటరమణ, నాయకులు బి.సూరిబాబు, రైతు సంఘం నాయకులు బంటు దాసు, డివైఎఫ్ఐ నాయకులు పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నియంత్రణే ధ్యేయంగా ఐఆర్ఎస్ నిర్వహించాలి: భాస్కరరావు



**పార్వతీపురం గ్రామీణం,మే2, మేజర్ న్యూస్ :** జిల్లాలో మలేరియా నియంత్రణ లక్ష్యంగా కృషి చేయాలని,ఐఆర్ఎస్ పక్కాగా నిర్వహించాలాని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. ఈ మేరకు జిల్లేడువలస గ్రామంలో ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును గమనించారు. ఇళ్లల్లో గల అన్ని గదుల్లోనూ పిచికారీ జరగాలన్నారు. ఐఆర్ఎస్ ఆవశ్యకతపై అక్కడ ప్రజలకు వివరించారు. ఐఆర్ఎస్ కు వినియోగమవుతున్న ఏసిఎం5% మోతాదుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్ప్రే చేస్తున్న సిబ్బంది మాస్క్,కళ్లజోళ్ళు,చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు. డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 915 గ్రామాల్లో ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని ఈనెల 1 న ప్రారంభమైన మొదటి విడత ఐఆర్ఎస్ వచ్చే నెల 15 వరకు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుందని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటితో పాటుగా సిబ్బంది డ్రైడే, ఫేవర్ సర్వే కార్యక్రమాలు పక్కాగా చేపడుతూ జిల్లాలో మలేరియా నియంత్రణకు కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన గోచెక్క గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు,మందులు పరిశీలించి ప్రతీ రోజూ హెల్త్ వెల్నెస్ కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. తదుపరి డోకిశీల పిహెచ్సీ తనిఖీ చేశారు. ఓపి నమోదు,ఫార్మసీ రికార్డులుపరిశీలించారు. ఓఆర్ఎస్,మందుల నిల్వల లభ్యతపై అడిగి తెలుసుకొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వై. మణి , పిహెచ్సీ వైద్యాధికారులు డా ఐశ్వర్య, డా కె.కౌశిక్, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ,ఎంటిఎస్ రామకృష్ణ,సూపర్వైజర్లు కృష్ణంరాజు,జయ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దానంలో నిజాయితీ ఉంటేనే దేవునికి ప్రీతి



**గరుగుబిల్లి, మే2, మేజర్ న్యూస్:** దానం అంటే నిజాయితీగా తాను సంపాదించిన సంపద నుండి... అర్హులకు చేసే గుప్త దానమే.... నిజమైన దానమని...జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నా రు. జట్టు ట్రస్ట్ స్థాపించి 27 సంవత్స రాలు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.దానమంటే ఎంత ఎక్కువ మొత్తంలో విరాళం ఇచ్చారు అనేదానికన్నా, ధర్మబద్ధంగా సంపా దించిన దాంట్లో ఎంత మొత్తం దానం చేసారో అదే దేవుని సన్నిధిలో రికార్డ్ అవుతుందని జట్టు ట్రస్ట్ వ్యవస్థా పకులు ,తోటపల్లి టెంపుల్స్ డెవల ప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యదర్శి డా డి పారి నాయుడు వెల్లడించారు.అవి నీతితో సంపాదించిన సంపదలో కోట్ల రూపాయలు దానం చేసేకన్నా నిజా యితీగా సంపాదించి దానం చేసిన ఒక్క పైసా సైతం దేవుని దృష్టిలో ఎక్కువ విలువ కలిగి ఉంటుందని పారినాయుడు అన్నారు.డబ్బు దానం ఇవ్వలేని వారు వాలంటీర్ గా శ్రమదానం చేయడం ద్వారా ప్రజల మన్ననలతో పాటు దేవుని ఆశీ స్సులు మెండుగా ఉంటాయని ఆ దిశగా వాలంటీర్లు పని చేయాలని హితవు పలికారు.అదేవిధంగా ప్రాథమిక పాఠశాల దశ నుండే పాఠ్యపుస్తకాలలో నీతి కథలు, ధ్యానము, సహజ జీవన విధానం, ప్రకృతి వ్యవసాయం తదితర అంశా లపై పాఠ్యాంశాలకు రూపకల్పన చేసే విధముగా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని డాక్టర్ పారినాయుడు కోరారు.చాలా సమస్యలకు మాన సిక ప్రశాంతత లేకపోవడమే కారణ మని ఇందుకు పరిష్కారముగా ప్రార్థన మందిరాల్లో ప్రశాంతత పెంచడానికి వనాలు పెంచడం ధ్యానం కోసం ప్రత్యేక మందిరాలు నిర్వహించాలని ఈసందర్భంగా కోరారు.ఈదిశగా దాతలు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి కార్యక్రమా న్ని నిర్వహించడానికి సహాయ సహ కారాలు అందించాలని డాక్టర్ పారి నాయుడు కోరారు.

## లారీ డ్రైవర్ అజాగ్రత్త వలన వ్యక్తి మృతి



**సీతానగరం మే 2 మేజర్ న్యూస్:** మండలంలోని తామరఖండి గ్రామ సమీపంలో ఇటుక బట్టీ కు లారి మధ్యలో ఇరుక్కు పోవడం జి సత్యం (55) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.పోలిసులు అందించిన వివ రాల ప్రకారం గజపతినగరం మం డలం పెదకాద గ్రామానికి జి సత్యం తవుడమ్మ గత మూడు సంవత్సరాలుగా తన అల్లుడు సీతానగరం కుమ్మరి విధి కు చెందిన కె సతిష్ ఇంటిదగ్గర వుంటు వారు తామరఖండి గ్రామం ఇటుక బట్టి వద్ద నివాసం వుంటు ఇటుక బట్టి పనులు చేసుకుండే వారు. ఇటుక తయారు కోసం వచ్చిన బూడిద లారి బట్టి ప్రక్కన వున్న సత్యం చూడకుండా లారిడ్రైవర్ అజాగ్రత్తగా నడప పడడంతో బట్టి కు లారి కు మధ్యలో ఇరుక్కుపోయి స్పృహ కోల్పోయాడు. వెంటనే పార్వతీపురం ఆస్పత్రికు తరలించారు వైద్యులు పరిశీలించి గా మృతి చెందినట్లు తెలిపారు.మృతిడు భార్య తవుడమ్మ పిర్యాదు మేరకు ఏ యస్ ఐ లంకశ్రీనువాసరావు కెసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, మే 2 మేజర్ న్యూస్:** ఎల్.కోట మండల కేంద్రంలో గల తన కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యల పై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా లలిత కుమారి గారు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించడం జరిగిందని..ఈ అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.నేడు నిర్వహించిన ప్రజా దర్బార్ లో 10 వినతులు వచ్చాయని వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వములో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజాదర్బార్కి వచ్చి పిర్యాదు చేయవచ్చు అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,ఏఎంసీ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, ప్రధాన కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, మాజీ ఎంపీటీసీ దుల్ల వెంకటరావు,అప్పల నాయుడు మాస్టర్, గోపి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్ సెట్ వితరణ



**పాలకొండ, మే 2 మేజర్ న్యూస్:** పాలకొండ పట్టణానికి చెందిన 13వ వార్డు పరిధి నెయ్యిల వీధి ప్రాంతానికి చెందిన పందూరు శంకరాచార్యులు మృతి చెందడంతో ఆయన జ్ఞాపకార్థం శుక్రవారం శంకరాచార్యులు కుమారులు శ్రీనివాసరావు కృష్ణారావు మనవడు సంతోష్ ఆక్సిజన్ సెట్ సిలిండర్ రోగులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆసుపత్రి సూపరెంటెడ్ డాక్టర్ జి నాగభూషణరావుకు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ నాగభూషణరావు వారిని అభినందించారు. సోఫియా రమణ సిబ్బంది ఉన్నారు.

## అందుబాటులోకి డిసిసిబి సేవలు



**చీపురుపల్లి, మే 2 మేజర్ న్యూస్:** జిల్లా ప్రజలుకు సహకార బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకు వస్తానని జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. డీసీసీబీ చైర్మన్ గా నియమితులైన నాగార్జునకు జిల్లా నలుమూలల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. శుక్ర వారం పలువురు ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తూర్పు సంఘం నాయకులు అంబల్ల అప్పలనాయుడు,ఆర్తే కృష్ణారావు గిరడ అప్పలనాయుడు, మజ్జి అప్పారావు, పిన్నింటి సూర్యనారాయణ, ముడిలి నాగభూషణం, సైలాడ శ్రీహరిబాబు, కరణం శ్రీనివాసరావు, కంది వెంకటరమణ, ఆల్తి రమణమూర్తి చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గంగుపల్లి సత్యనారాయణ, రౌతు రాము, రవీంద్ర నాయుడు, విశ్వేశ్వరరావు, బ్రాహ్మణ సంఘ నాయకులు బోగాపురపు వాయునందన శర్మ, రామూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్పం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ మీటింగ్




**మెరకముడిదాం మే 2 మేజర్ న్యూస్:** బుదరాయవలస పోలీస్ స్టేషన్ పరిధి లో గల యాడిక గ్రామాన్ని చీపురుపల్లి సి.ఐ జి. శంకర్ సిబ్బందితో పాటు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంకల్పం యాంటీ డ్రగ్ అవేర్నెస్ మీటింగ్ ను కండక్ట్ చేయడం జరిగింది. దీంతో పాటు రోడ్డు ప్రమాదాలపై అవగాహన మరియు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ నేరాలు నియంత్రణపైనా అవగాహన కల్పించారు. అలాగే ప్రజలంతా జూదం, మత్తు పదార్థాల జోలికి పోకుండా వాటికి దూరంగా ఉండాలని తెలియ జేసారు .గ్రామం లో ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు జరిపితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

## అసంపూర్ణంగా ఉన్న జాతీయ రహదారిపై తాత్కాలిక మెరుగులు



**పూసపాటిరేగ, మే 2,మేజర్ న్యూస్:** పూసపాటిరేగ జాతీయ రహదారి పునర్ వైభవానికి నోచుకోక గుంతలమయింగానే మిగిలిపోయింది.గతంలో నిర్మించిన జాతీయ విస్తరణ రహదారి పనుల్లో ఎన్ హెచ్ ఏ ఐ ( జాతీయ రహదారుల విస్తరణ సంస్థ ) సాంకేతిక కారణాలను సాకుగా చూపి అసంపూర్తిగా నిలిపివేశారు. గత రహదారు విస్తరణ పనుల్లో రహదారి పైపులను కూడా హైడ్రాలిక్ వాహనాల ద్వారా తవ్వకాలు కూడా చేపట్టి అప్పట్లో అర్ధాంతరంగా నిలిపివేశారు. పూసపాటిరేగ జాతీయ రహదారి కూడలి నుంచి కిలోమీటర్ మేర ఎలా రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వాహన ప్రమాదాలు కూడా కోకొల్లలుగా మారి వాహనదారులు ఆసుపత్రుల దారి పడుతూనే ఉన్నారు. పలుమార్లు జాతీయ రహదారి విస్తరణ సంస్థకు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో స్థానికులే గుంతలు కప్పుకుంటూ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక చర్యలు చేపడుతున్నారు. తాజాగా కూడా స్థానికులే మరో మారు తాజాగా కురిసిన వర్షాలకు గుంతలు పూర్తిగా పాడవడంతో స్థానికులు వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారులకు వేసే క్రషర్ను వేసి గుంతలను తాత్కాలికంగా పూర్తి వేసినప్పటికీ రెండు రోజులు ముచ్చటగానే మిగిలిపోతుందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి అసంపూర్తిగా నిలిపివేసిన జాతీయ రహదారి విస్తరణ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## కిశోరి వికాసం విజయవంతం చేయాలి



**గరుగుబిల్లి,మే 2,మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న కిశోరి వికాసం కార్యక్రమంను విజయవంతం చేయాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి అన్నారు.మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కిశోరి వికాసం సమ్మర్ క్యాంపు కార్య క్రమంను నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పి వో సుగుణకుమారి మాట్లాడుతూ కిశోరి వికాసం కార్య క్రమమును వచ్చేనెల 12వ తేదీ వరకు నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా 11 సంవత్సరాల నుంచి 18 సంవత్స రాలు బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబ నను మెరుగు పరచడమే ఈ కార్య క్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలి పారు. కిశోరి వికాసం కార్య క్రమం బాలికల బంగారు భవిష్య త్తుకు పునాది వేస్తుందని,అదే విధంగా ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికార దిశగా వేసే అడుగులకు చేయూతను ఇద్దామని పేర్కొన్నారు. రక్తహీనత నివారణే ధ్యేయంగా గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమును పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు.ఈకార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అరుణకుమారి, అంగ న్వాడి వర్కర్లు మరదాన కల్పన, ఎస్ లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## మల్లి పిటీజీ పాఠశాలలో 123 సీట్లు భర్తీ.. జూన్ 4న లాటరీ

**సీతంపేట మే 2, మేజర్ న్యూస్:** మల్లి పిటీజీ బాలురు గురుకులం లో 123ఖాళీలు ఉన్నాయని, భర్తీ కోసం ఈ నెల 25తేదీ లోగా అర్హులైన పిటిజీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీ ఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు. మూడవ తరగతిలో 80సీట్లు, నాల్గువలో 16,ఐ దులో 10,సిక్సలో ఒకటి, ఏడులో మూడు, ఎనిమిదిలో 6,తొమ్మిదిలో 7,సీట్లు ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జూన్ 4న మల్లి పిటిజీ పాఠశాల లో జరిగే లాటారి కి హాజరు కావాలని పీఓ ప్రకటనలో పేర్కొన్నారు

# 7న వాసవీమాత జయంతి ఉత్సవాలు



**విజయనగరం టౌన్, మే 2, మేజర్ న్యూస్:** వైశాఖమాస శుక్లపక్ష దశమి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా రెండు రోజులు జయంతి ఉత్సవాలు నిర్వహించబడునని దేవస్థానం అధ్యక్షులు నారాయణం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం దేవస్థానం కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దేవాలయం అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ ఏసీ చేయించడం, ఫ్లోరింగ్, అధునాతనమైన విద్యుత్ దీపాలు ఏర్పాటు, అదేవిధంగా దేశంలో మొట్ట మొదటిసారిగా వాసవి మాత జీవిత చరిత్రకు సంబంధించిన 25 ఘట్టములు హైదరాబాద్ కు చెందిన శిల్పులచే ఎంతో ఆకర్షనీయంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ ఘట్టములను మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ ముఖ్య అతిధిగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలో విశిష్ట అతిధిగా రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, గౌరవ అతిధిగా స్థానిక శాసన సభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజు హాజరువుతున్నట్లు తెలిపారు. దేవాలయం గౌరవ అధ్యక్షులు కోలగట్ల వీరభద్రస్వామి పర్యవేక్షణ లో కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 6 వ తేదీ మంగళవారం అమ్మవారికి 108 మంది దంపతులచే అష్టోత్తర శతకలశ ప్రదక్షిణ జరుగునని, బుధవారం వారం వాసవీ మాత జయంతి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేకపూజలు, అభిషేకంలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో అలంకరించనున్నట్లు, సాయంత్రం 6 గంటలకు అమ్మవారిని తిరువీధుల్లో ఋక్విత్వుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఊరేగించడం జరుగుతుదన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులచే 102 రకాల పిండివంటలు అమ్మవారికి సారె సమర్పించడం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో కాపుగంటి ప్రకాష్ మాట్లాడుతూ 130 సంవత్సరంల చరిత్ర కలిగిన దేవాలయంను సుందరీకరించుటలో సభ్యులు కృషి మరువరానిదాన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి జయంతి ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మురుగున్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, ఎస్.బి.టి.మార్కెట్ అధ్యక్షులు బుడ్డెపు వెంకటరావు,చెన్నా బుచ్చి జనార్ధనారావు, సీతారామయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పర్యటనను విజయవంతం చేసేందుకు తరలిన టీడీపీ శ్రేణులు



**చీపురుపల్లి మే 2 మేజర్ న్యూస్:** ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేసేందుకు చీపురుపల్లి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో టీడీపీ, కూటమి శ్రేణులు శుక్రవారం తెల్లవారు జామున తరలి వెళ్లారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం, భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పర్యటనను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో చీపురుపల్లి నియోజకవర్గం నుంచి భారీగా టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు.

## అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే బేబి నాయన



**బొబ్బిలి,మే 2: మేజర్ న్యూస్:** అమ్మవారి దర్శనం కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఆదేశించారు.ఈ మేరకు బొబ్బిలి గ్రామదేవత శ్రీ దాడితల్లి అమ్మవారి పండుగ మంగళవారం జరగనున్న నేపథ్యంలో బొబ్బిలి పట్టణం, గొల్లపల్లిలో పండుగ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మరియు డిఇ తో కలిసి గౌరవ ఎమ్మెల్యే దర్బారు హాలులో శుక్రవారం సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ అమ్మవారి రథం మాను పురవీధుల్లో తిరిగేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, అవసరమైన చోట రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేయాలని సూచించారు.పండుగ రీత్యా వచ్చే చుట్టాలు, బంధువల వలన అధిక నీటి వినియోగం కారణంగా, మంచి నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు.పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.రథం మాను తిరిగే ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్స్, కరెంటు తీగలు, అడ్డంగా పెరిగిన చెట్లకొమ్మలను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రధాన ఆలయం వద్ద ఉన్న కాలువ సమస్య తన దృష్టికి వచ్చిందని, గుడికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి తో పాటు డిఇ పాల్గొన్నారు.

## కిశోర్ బాలికల సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు



**రామభద్రపురం, మే 2 మేజర్. న్యూస్ :** కిశోర బాలికల్లో పరిశఉభ్రత రుతుక్రమం బాలికల హక్కులు, లింగ సమానత్వం విద్య, ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలతో పాటు సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు రత్నం కుమార్ కృష్ణకుమారి, సూర్యకుమారిలు, తెలిపారు. శుక్రవారం పాతరేగ సచివాలయంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మే 2 నుంచి జూన్ 10వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మే 2న సెషన్ వన్లో భాగంగా బాలికల సమిష్టి పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రుతుక్రమం పరిశుభ్రత నిర్వహణ లైంగిక విద్యపై అవగాహన కల్పించారు. కౌమార దశలో ఐరన్లోపం, రక్తహీనతపై తెలిపారు. అలాగే సైబర్ భద్రత ఆన్లైన్ భద్రత సమస్యలపై వివరించాలని అంగన్వాడీలకు సూచించారు. శారీరక వ్యాయావ ఎం క్రీడల పాముఖ్యత వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గొర్లి అనురాధ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ సిబ్బందిని ఆదేశించిన కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి,మే 2: మేజర్ న్యూస్:** పట్టణం లో అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు.ఈ మేరకు బొబ్బిలి పురపాలక సంఘం లో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరంలో భాగంగా గౌరవ కమిషనర్ వారు టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటు సంబంధించి వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులేషన్ సెక్రటరీలు టెక్నికల్ పర్సన్స్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.కమిషనర్ ఛాంబర్ లో శు క్రవారం సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు సెంటర్ మీడియంలో మరియు ఫ్లైఓవర్ పై ఎటువంటి ఫ్లెక్సీలు పోస్టర్లు లు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేస్తూ అలా ఏర్పాటు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మరియు పెనాల్టీలు వేస్తామని ప్రజలకు తెలియజేయవలసిందిగా తెలియజేశారు. నగరంలో ఎటువంటి అనధికారికి నిర్మాణము జరగకుండా చూడవలసిన బాధ్యత ప్లానింగ్ సెక్రటరీ లేదని తెలియజేశారు దీనికి సహకరించవలసిందిగా ఎల్టిపి లకు ఆదేశించడం జరిగింది. ప్రతిరోజు ప్లానింగ్ సెక్రటరీలు తమ తమ వార్డులలో క్షేత్రస్థాయిలో పరిశీలనలో చేయవలసిందిగా తెలియజేశారు. ఏవైనా పబ్లిక్ ఓపెన్ స్పేసెస్ ను ప్రజలకు ఉపయోగకరముగా తీర్చిదిద్దుటకు ప్రణాళిక సిద్ధం చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు.

## బాలికల భవితకు 'కిషోరివికాసం ': సీడీపీవో నాగమణి

**దత్తిరాజేరు, మే 2 మేజర్. న్యూస్ :** బాలికల భవిత కోసం వారికి ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "కిషోరివికాసం" పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ నాగమణి అన్నారు. మండలంలో పెదమానాపురం సచివాలయం వద్ద మొదటిరోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సచివాలయాలలో మే 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.15 నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు,11-14 ఏళ్లలోపు ఉన్న డ్రాపౌట్స్ నుగుర్తించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల,ఎఎన్ఎం రవణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# బంద్ విజయవంతం..



దుంబ్రిగుడ, మే 2,మేజర్ న్యూస్:-మండల కేంద్రంలోనిఆదివాసి గిరిజన సంఘం స్పెషల్ డీఎస్సీ పోరాట కమిటీ ఆధ్వర్యంలోని శుక్రవారం నిర్వహించిన బందు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా కిరాణా దుకాణా దారులు మూసివేశారు. అనంతరం గిరిజన సంఘం స్పెషల్ డీఎస్సీ పోరాట కమిటీ మాట్లాడుతూ గిరిజన స్పెషల్ డీఎస్సీ కి ఆర్డినెన్స్ తీసుకుని రావాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, 100% ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని కోరారు. ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియమక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులు మెగా డీఎస్సీ నుండి మినహించాలని, ఏజెన్సీ ప్రాంతంలో మొత్తం ఉపాధ్యాయ పోస్టులు 766 ఆదివాసులకు దక్కేవి కేవలం 42 పోస్టులు కేటాయించడం పై మండిపడ్డారు. భవిష్యత్తులో పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజా సంఘ నాయకులు పోతురాజు, సురేష్ కుమార్, సింహాచలం, నాగేశ్వరరావు, దాస్, రామకృష్ణ, గురుమిసింగ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్లు పట్టుకున్న
## ముగ్గురు వ్యక్తులు అరెస్టు



నర్సీపట్నం మే 2 మేజర్ న్యూస్: నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం పాకలపాడు గ్రామం వద్ద శుక్రవారం గంజాయి స్మగ్లర్లను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. నర్సీపట్నం రూరల్ సి. ఐ. రేవతమ్మ ఆధ్వర్యంలో, గొలుగొండ ఎస్సై రామారావు, నర్సీపట్నం రూరల్ ఎ. ఐ. రాజారావు మరియు నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిబ్బంది తో మాటు వేసి పాకలపాడు శివారు లో ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 50 కేజీల గంజాయి ఒక కారు, ఒకే సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అరెస్టు చేశామని నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాస రావు తెలిపారు.. ముద్దాయిలు వద్ద నుండి. మారుతి ఎర్టిగా కారు డోర్లలో డిక్కీ అరలలో ఎవరికీ తెలియకుండా గంజాయి స్మగ్లర్లు 50 కేజీలు గంజాయిని రవాణా చేస్తూ నర్సీపట్నం రూరల్ పోలీసులకు పట్టుబడ్డారు.

### గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముద్దాయిలు

1 వ ముద్దాయి పరిలో ఉన్నాడు ( గతములో రెండు గంజాయి కేసు లు లో ముద్దాయి గా ఉన్నాడని)2 కర్రి అప్పన్న తండ్రి లేట్ నాగేశ్వర రావు , 27 సంవత్సరములు, కులం గవర, వ్యవసాయం, దబ్బకోట గ్రామం,కులం గవర, తాపీ మేస్త్రి , దబ్బకోట గ్రామం, ధారకొండ పంచాయితీ, ( గతములో 4 గంజాయి కేసు లు లో ముద్దాయి గా ఉన్నాడు. ) 4) కర్రి దార తండ్రి అప్పు రావు , 21 సంవత్సరములు, కులం గవర, బైక్ మెకానిక్ , దబ్బకోట గ్రామం, ధారకొండ పంచాయితీ, జి. కె. వీధి మండలం జిల్లా ( డ్రైవరు ) వీరు వద్ద నుండి ప్రాపర్టీను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు1) 50 కె. జి. గంజాయి, విలువ, 2,50,000/-, 2) మారుతి ఎర్టిగా కారు .-5266, 3) స్మాల్ సెల్ ఫోన్ -12 వ , 3 వ 4 వ ముద్దాయి లు ఒకే కుటుంబము గ్రామం వద్ద 50 కె. జి. ల గంజాయి ని కె. జి. ఒకకేంటికి 5,000/- రూపాయలు చొప్పున కొని 1 వ ముద్దాయికి ఇవ్వడానికి , 4 వ ముద్దాయి ద్వారా కారు లో తుని పంపుమండగా, పాకలపాడు గ్రామ శివారు లో , నర్సీపట్నం రూరల్ సి. ఐ. రేవతమ్మ నర్సీపట్నం రూరల్ ఎస్. ఐ. రాజారావు, గొలుగొండ ఎస్. ఐ. రామారావు సిబ్బంది మాటు వేసి, ముగ్గురు ముద్దాయిలు ను పట్టు కొని వారి వద్ద నుండి 1) 50 కె. జి. గంజాయి, విలువ, 2,50,000/ విలువ చసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారు

# మండల పరిషత్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించండి

### ఎంపీపీ వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్



పరవాడ, మే 2, మేజర్ న్యూస్: మండల పరిషత్ పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని అంటూ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గత సమావేశం లో ప్రజా ప్రతినిధులు అడిగిన సమస్యలు పై వివరణ ఇస్తూ, వాటి సమాధానాలు పై అన్ని శాఖల అధికారులు వారి నివేదికను ఎంపీడీవో ధర్మారావు చదివి వినిపించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం , విద్య, ఆరోగ్య , గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ, తదితర శాఖల పై ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మండల అధికారుల తో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు వారి పంచాయతీ సమస్యలకు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, ప్రతి శాఖలపై రివ్యూ లు జరుపుతూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న మన మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానం లో నిలుపాలని కోరారు. అలాగే మండల పరిషత్ నిధులు నుండి మండలం లో వున్న ప్రతి ఎంపీటీసీ కి సుమారు 10 లక్షల రూపాయలు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలుకు ఆమోదం తెలపడం జరిగిందని తెలుపుతూ , ఆ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో వేతన దారులకు గిట్టుబాటు కూలి అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని, వేసవి తాపం నుండి ఉపశమనం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, అలాగే గ్రామాల్లో సమస్యలు లేకుండా వేసవి ఎద్దడిని తట్టుకునేట్టు నిరంతరం మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అన్నారు, జల జీవన్ మిషన్ పనులను గుత్తేదారులు సకాలంలో పూర్తిచేసి ఇంటింటికి త్రాగునీరు అందించాలని అన్నారు. అలాగే మిగతా శాఖల్లో సకాలంలో ఉండే పనులును పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో వివరించే అంశాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు. శాఖల వారిగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎంపీపీ ఆదేశించడం జరిగింది. అలాగే 10వ తరగతి ఫలితాలు లో పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా లో 1%ర్ ఢ 2అం% రావడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు బాధ్యతగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశిస్తూ ప్రజా ప్రతినిధులు కు ఏ సమస్యలు ఉన్నా ఎంపీడీఓ, ఎంపీపీ దృష్టికి తీసుకురావాలని తక్షణమే ఆ సమస్య పరిష్కరనికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ధర్మ రావు , తాసిల్దార్అంబేద్కర్, మండల పరిషత్ కార్యాలయ పర్యవేశకులు రాంబాబు, ఆర్డబ్ల్యుఎస్ జేఈ షణ్ముఖ ఆర్ అండ్ బి జేఈ లలిత, ఆర్ఇసిఎస్ సాయి,పరవాడ మండలంలో గల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి హెల్పర్ల నియామకం



మునగపాక మే 3 మేజర్ న్యూస్ మండలంలో ఇటీవల ప్రభుత్వం ఐదు అంగన్వాడి హెల్పర్లను నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే, సిరస పల్లి, మూలపేట, తిమ్మరాజుపేట, మునగపాక, గ్రామాలలో కొత్తగా ఎంపికైన అంగన్వాడి హెల్పర్లకు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన అంగన్వాడి హెల్పర్లను అంకితభావంతో పనిచేయాలని, అంగన్వాడీలో పిల్లలను, తమ సొంత పిల్లలు గా భావించి ,, బాధ్యతాయుతంగా, పనిచేయాలని, సూచించారు, కొన్నిచోట్ల అంగన్వాడి టీచర్లు,కేంద్రాలు తెరవలేదని, కంప్లైంట్ లు వస్తున్నాయని, హాజరు పట్టిక లో కూడా తేడాలు ఉన్నాయని, ఆకస్మిక తనిఖీలు లో పట్టుబడితే ఉపేక్షించలేదని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారుల

# అరకులోయలో బంద్ విజయవంతం

### మూతపడ్డ పర్యాటక కేంద్రాలు
### రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తున్న ఆదివాసులు



అరకులోయ,మే2,మేజర్ న్యూస్:ఆదివాసీ డిఎస్సీ ఆర్డినెన్స్ జారీ చేయాలని,జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసులు శుక్రవారం చేపట్టిన బంద్ విజయవంతమైంది.రాజకీయ పార్టీలకతీతంగా ఆదివాసులంతా ఒకే తాటిపైకి నిలబడి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంద్ నిర్వహించడంతో మునుపెన్నడూ లేనివిధంగా బంద్ జయప్రదమైంది.ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ, ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించడంతో ఊహించిన దానికంటే బంద్ సక్సెస్ అయ్యింది.బంద్ సందర్భంగా పర్యాటక కేంద్రాలైన గిరిజన సంస్కృతి మ్యూజియం, కొత్తవలస,పద్మాపురం ఉద్యానవన కేంద్రాలతో పాటు రణజిల్లేడ,చాపరాయి జలపాతాలు మూతబడ్డాయి. వర్తకులు స్వచ్ఛందంగా దుకాణ సముదాయాలను మూసివేసి వ్యాపార లావాదేవీలను నిలిపివేశారు. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కాగా, రాకపోకలు సాగించడానికి యత్నించిన ప్రైవేటు వాహనాలను రోడ్లపై నిలిపివేసి ఆందోళన కారులు బంద్ చేపట్టారు.దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ప్రధాన రహదారులపై గిరిజనులు ప్లే కార్డులతో బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ మహిళా నాయకురాలు పాచిపెంట. శాంత కుమారి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి.రామారావు,ఆదివాసీ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు చట్టు. మోహన్,సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని,గిరిజన ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.నూటికి నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులతోనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంటనే ఆ మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక డీఎస్సీ ప్రకటించి, జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి ఆదివాసులకు న్యాయం చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని వారు తెలిపారు.ఆదివాసులు చేపట్టిన బంద్ పై ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల రెండో రోజు బంద్ కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్టు బాలదేవ్,ఉమామహేశ్వర రావు,పాచిపెంట. శాంతకుమారి,చట్టు.మోహన్, రామారావు తెలిపారు. ఆదివాసుల ఉద్యమానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.బంద్ కు ఎమ్మెల్సీ కుంభా.రవిబాబు,ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం,జెడ్పిటిసి శెట్టి.రోషిణి సంఘీభావం తెలిపారు.గిరిజనుల తొలి రోజు బంద్ శాంతియుత వాతావరణంలో ముగిసింది.లలల

### నియోజవర్గంలో పలు తారు
# రోడ్లకు నిధులు మంజూరు



ఆమదాలవలస, మే 2, మేజర్ న్యూస్

ఆమదాలవలస నియోజకవర్గంలో పలు గ్రామాలకు కలుపుతూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ నాబార్డ్ నిధులు రూ.3.20 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమదలవలస మండలంలో సిఎస్పి రోడ్డు నుండి వెదుళ్ల వలస ఆర్ అండ్ బి రోడ్డు కలుపుతూ బొబ్బిలిపేట రహదారి నిమిత్తం ఒక కోటి ?80 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే పొందూరు మండలం తాడివలస నుండి గంద్రేడు వరకు రూ. 80 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే సరుబుజ్జిలి మండలం మతలబుపేట నుంచి చిన్న మతలబు పేట వరకు తారు రోడ్డు వేయుటకు రూ. 80 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదములు తెలిపారు.

## భారీ గాలులకు నేలకొరిగిన చెట్లు



ఆమదాలవలస రూరల్, మే 2, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. భారీ గాలులతో కూడిన వర్షం వలన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. భారీ గాలుల ప్రభావానికి శివాలయంలో రేకులు ఎగిరిపోయాయి. గ్రామంలో ఉన్న భారీ చెట్లు విరిగిపోయి దుకాణాలపై పడడంతో స్థానికులు ఇబ్బందులు గురయ్యారని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొరిగిన చెట్లను గ్రామస్తులు తొలగించి రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ నష్టం పై అధికారులు తక్షణమే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## అమరావతి పునః ప్రారంభ సభలో...

### నరసన్నపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు..



నరసన్నపేట మే 2 మేజర్ న్యూస్ : అమరావతి రాజధాని నిర్మాణ పునః ప్రారంభ సభలో నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆంధ్రుల కళల రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో నరసన్నపేట నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు పాల్గొన్న ఈ సభలో కార్యకర్తలు నాయకులు ఆధ్యాంతము ఆసక్తిగా ప్రసంగాలను విన్నారు.

### ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేధిక
# (పబ్లిక్ గ్రీవెన్స్ ) అర్జీలకు ప్రాధాన్యత

### జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం/కాశీబుగ్గ,మే.02, మేజర్ న్యూస్:ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషను లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ప్రజలు వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖా ముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ లో వచ్చే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక ద్వారా పంపించాలని ఎస్పి తెలిపారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల ప్రజలు ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషనులో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి కోరారు.

# బారువా బీచ్ ఫెస్టివల్స్ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

### స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం/సోంపేట,మే02, మేజర్ న్యూస్: బారువా బీచ్ ఫెస్టివల్స్ ఏర్పాట్లు పక్కాగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బారువా బీచ్ ఫెస్టివల్స్ పై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలిసి శుక్రవారం ఆయన జిల్లా అధికారులుతో ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. స్పోర్ట్స్ ఏర్పాట్లు పై చర్చించారు. పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి చర్చించారు. బీచ్ అంతా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ఆలివ్ రిడ్లీ తాబేళ్లను సముద్రములో విడిచిపెట్టారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ దొనక పృధ్వి రాజ్ కుమార్, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, జి. వెంకటేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, వ్యవసాయ శాఖ జేడీ త్రినాథ్ స్వామి, జిల్లా విద్యా శాఖ అధికారీ తిరుమల చైతన్య, జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారీ డాక్టర్ అనిత, ఉద్యన వన శాఖ జిల్లా అధికారీ ప్రసాద్, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణలను అడ్డుకోండి...

- తాహసిల్దార్ కు వినతిపత్రం.



సారవకోట మే 2 మేజర్ న్యూస్: సారవకోట మండలం చీడిపూడి లోని సుభద్రమ్మ చెరువు, గ్రామ దేవత మండపానికి అనుకున్న ప్రభుత్వ స్థలాలు, కొత్తచెరువు ప్రాంతం, గ్రామంలోని ఇతర చెరువులు, ఆక్రమణలకు గురవుతున్నాయని రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సారవకోట మండల తహసిల్దార్ కు విజ్ఞప్తి చేసినట్లు చీడిపూడి వాసులు, స్వేచ్ఛ హ్యూమన్ రైట్స్ (ఎన్జీవో) సంస్థ సభ్యులు, జనసేన నాయకులు వి. రామశేఖర్ తెలియజేశారు. గ్రామంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువులు అన్యాక్రాంతం నిలువరించవలసిన అవసరం ఎంతైనా ఉందని, పర్యావరణ హితం కోసం, గ్రామ పరిరక్షణ కోసం రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని, సర్వే నిర్వహించి చెరువులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.

## వికలాంగులకు చేయూతే లక్ష్యం.



నరసన్నపేట మే 2 మేజర్ న్యూస్:

వికలాంగులకు చేయూతనందించే లక్ష్యంలో భాగంగా నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సహకారంతో , నరసన్నపేట పట్టణంలోని జగన్నాధపురం వీధికి చెందిన బదరాస కాలమ్మ సూరపు జయలక్ష్మిలకు టిడిపి నాయకులు కేల.చిరంజీవిరావు ఆధ్వర్యంలో శుక్రవారం వీల్ చైర్స్ అందజేశారు. గత కొన్నేళ్లుగా నడవలేని స్థితిలో ఉన్న వీరికి వీల్ చైర్స్ అందజేసి ఆదుకోవాలని స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి విజ్ఞప్తి చేయగా స్పందించిన ఆయన వెంటనే వీల్ చైర్లు అందజేసేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం జగన్నాధపురం వీధికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు, కేల.చిరంజీవిరావు, మల్లేశ్వరరావు, తాతపూడి వెంకటరమణ, తలాస నాగభూషణరావు, మెండ అప్పలనాయుడు, తాతపూడి శంకర్, అల్లాడ రమణ వీల్ చైర్స్ అందజేశారు. ఈ సందర్భంగా వీరు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా శ్రీవిజయ దుర్గ ఉత్సవ విగ్రహ పూజలు



సరుబుజ్జిలి, మే 2, మేజర్ న్యూస్:సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వేద పండితులు ఆరవెల్లి భాస్కర శర్మ ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గ ఉత్సవ విగ్రహ పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ, అభిషేకాలు, పంచామృత అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ విగ్రహ దాత నానుపాత్రని భుజంగరావు మాస్టార్ దంపతులతో హెూమాలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మొదలవలస మల్లేశ్వరరావు మాస్టర్, బిర్లంగి శివన, సీపాన నాగం, కిల్లి శ్యామలరావు, గొందు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పైరవీలు తోనే బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు

బీసీ కార్పొరేషన్ రుణం మంజూరిలో అవినీతిమయం

జీవీఎంసీ యూసీడీ విభాగం అధికారులు పొంతన లేని సమాధానం

మూడు వేల మంది దరఖాస్తు చేస్తే కేవలం 179 మంది ఎంపిక

స్థానిక రాజకీయ కార్యాలయం నుంచి సిఫారుసు లేఖలను స్వీకరించిన యుసిడి అధికారులు






గాజువాక , మే 2, మేజర్ న్యూస్

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జోన్ 6 యు సి డి విభాగంలో రాజకీయ నాయకుల సిఫార్సు లేఖలు పరిగణంలోకి తీసుకొని బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు అధికారులు బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తున్నారు. గాజువాకలో గత ప్రభుత్వంలో ప్రతి పథకం సామాన్య ప్రజలకి నేరుగా వచ్చే విధంగా ఉండేది, గాని ఇప్పుడు జీవీఎంసీలో టీడీపీ నేతల సిఫార్సు లేఖలో పేర్లు ఉంటే పథకం వర్తిస్తుంది. అర్హులకు కూడా మెలిక పెట్టి నిరాశ పెట్టడంలో ప్రతిభవంతులు యూసీడీ విభాగం ఉద్యోగులు. సుమారు మూడు వేల మంది నిరుద్యోగులు, ప్రజలు బీసీ కార్పొరేషన్ రుణం కోరుకు దరఖాస్తు చేసుకుంటే, ఆ దరఖాస్తులను పక్కన పెట్టిన యూసిడి విభాగం అధికారులు, స్థానిక రాజకీయ నాయకుల అనుచరుల సిఫార్సు లేఖను పరిగణంలోకి తీసుకొని వాళ్లకి మాత్రమే చరవాణి ద్వారా సమాచారం అందించి, రుణం మంజూరీకి త్వరగతిన పనులు పూర్తి చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రతి రోజు గాజువాక జీవీఎంసీ జోన్ -6లో యుసిడి విభాగంకి దరఖాస్తుదారులు చేరుకొని వివరాలు అడిగితే ఈవిభాగంలో ఉన్న అధికారులు పొంతన లేని సమాధానాలు చెబుతూ, దరఖాస్తుదారులకు కాలు అరిగేలా తిప్పిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మూడువేల మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పక్కన పెట్టి, గాజువాక టిడిపి కార్యాలయంలో ఉన్న వ్యక్తిని పక్కన కూర్చోబెట్టి రాజకీయ సిఫార్సు లేఖలో ఉన్న దరఖాస్తులను పరిగణలో తీసుకొని వాళ్లకి సమాచారాన్ని అందించి రుణం మంజూరయ్యే విధంగా యుసిడి విభాగంలో పనులు జరుగుతున్నాయని కొందరు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. యుసిడి విభాగంలో పనిచేస్తున్న అధికారులు రాజకీయ నేతల సిఫార్సు లేఖపై గాజువాక కార్యాలయంకి బదిలీపై వచ్చారని, అందుకని వాళ్లు సిఫార్సులో ఉన్న పేర్లు వాళ్ళకే మాత్రం బీసీ కార్పొరేషన్ రుణం మంజూరీ చేస్తారని ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కలుగజేసుకొని ఈబీసీ కార్పొరేషన్ రుణం మంజూరు విషయంలో క్లుప్తంగా దర్యాప్తు చేస్తే ప్రతి దరఖాస్తు వెనక రాజకీయ నాయకుడు సిఫార్సు చేసిన ఒక గుర్తుంటుందని, దాని ఆధారంగా వాళ్లకి మాత్రమే బీసీ కార్పొరేషన్ రుణం మంజూరి జరుగుతుందని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## భక్తిశ్రద్ధలతో శ్రీరాముని దర్శించుకున్న పల్లె ప్రజలు



అచ్యుతాపురం మే 2 మేజర్ న్యూస్..

ఎలమంచిలి మండలంలోని పేట బయ్యవరం, ఏటికొప్పాక, పురుషోత్తపురం, లైన్ కొత్తూరు, రామకృష్ణాపురం కాలనీ, సోమన్నపాలెం, బీరకాయల పాలెం, కొత్త ఎర్రవరం మరియు ఎలమంచిలి కొత్తపేట గ్రామాలలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించిన శ్రీరామరక్షా రథయాత్ర భక్తిశ్రద్ధలతో సాగింది. ప్రతి గ్రామంలోనూ శ్రీరామ రక్షా రథాన్ని మంగళ హారతులతో,కోలాటాలతో, భజనలు, కీర్తనలుతో, సేవ గరిడిలు తో ఘనంగా స్వాగతం పలికి గ్రామాల్లోకి తీసుకెళ్ళి అయోధ్య రాముడే మా గ్రామానికి వచ్చాడని ఆనందోత్సాహాలతోపల్లె ప్రజలు దర్శించుకున్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రసాదాలు తయారు చేసి భక్తులకు పంచారు. ముఖ్యఅతిథిగా ఎలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పిల్లా రామకుమారి హాజరయ్యారు. కళాకారులను అభినందించారు. కలిదిండి శివాజీ బహదూర్, దాట్ల వర్మ బోరవెల్లి ప్రమోద్ కుమార్, రఘు రాజు, పప్పు ఈశ్వరరావు,ఆడారి గంగాధర్, రాజాన సత్యనారాయణ, కొల్లి అప్పారావు , సర్పంచులు కౌన్సిలర్లు, పాల సొసైటీల అధ్యక్షులు, విశాఖ డైరీ సూపర్వైజర్లు, భక్తులు పాల్గొన్నారు.

# అదాని ప్రాజెక్టు వల్ల రైవాడ ఆయకట్టుకు విఘాతం

- ఇటు సాగునీరు, అటు తాగునీరు ప్రశ్నార్థకం
- ప్రాజెక్టు నిలుపుదల చేయకుంటే ప్రజా ఉద్యమం తప్పదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న హెచ్చరిక



దేవరాపల్లి, మే 2, (మేజర్ న్యూస్) : అదానికి చెందిన రైవాడ ఓపెన్ లూప్ పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టు వల్ల విశాఖ త్రాగునీటికి, రైవాడ ఆయకట్టుకు తీవ్రమైన విఘాతం కలుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.అదాని హైడ్రోపవర్ ప్రాజెక్టు పనులకు అవసరమైన భూమి 213.80 ఎకరాల భూ సేకరణకు మారిక గ్రామంలో విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ గత నెల 23న ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఆ మేరకు వేపాడ మండలంలోని మారికకొండ, అక్కడి గిరిజనుల జీవ నాధారమైన భూమిని అదానికి కట్టబెట్టాలని చూస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. దీనిని స్థానిక గిరిజనులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.విద్యుత్ డిమాండ్ సమయంలో నీటిని పంప్ చేసి విద్యుదుత్పత్తి జరిగేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని అన్నారు. నీటి నిల్వ కోసం సమ్మెద ఎగువన ఒక రిజర్వాయర్, సమ్మెద దిగువన మరో రిజర్వాయర్ నిర్మించనున్నారని తెలిపారు. ఈ రెండు రిజర్వాయర్లుతో శారద నదిపై నిర్మించిన రైవాడ జలాశయానికి వచ్చే నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. అనంతగిరి, వేపాడ మండలాల నుంచి వచ్చే నీటి వాగులను పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టుల నిమిత్తం నిర్మించే రిజర్వాయర్లకు మళ్లిస్తారని తెలిపారు. ఈ నీటి ప్రవాహం శారద సదిలోకి రాకపోతే, దీనిపై నిర్మించిన రైవాడ జలాశయానికి నీరు రాకుండా పోతుందని అన్నారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన (వారాడ నారాయణమూర్తి) రైవాడ జలాశయం కింద దేవరాపల్లి, కె.కోటపాడు, చోడవరం, వేపాడ మండలాల్లో 21,344 ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయని అన్నారు. రైవాడ నీటిని విశాఖ నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రతిరోజూ 15 ఎం జి డి లను విడుదల చేస్తున్నారని దీనివలన ఇప్పటికే ఆదనపు ఆయకట్టుకు ఆరు వేల ఎకరాలకు సాగునీరు నిలిపి వేశారని తెలిపారు. విశాఖ నగర ప్రజలకు సంబంధించి దాదాపు 5.50 లక్షల మందికి పైగా తాగునీటి సౌకర్యం రైవాడ జలాశయం ద్వారా లభిస్తోందని అన్నారు. విద్యుదుత్పత్తి కోసం ఆదాని రిజర్వాయర్లకు ఈ నీటిని మళ్లిస్తే దీని కిందనున్న ఆయకట్టు భూములకు, విశాఖ నగర ప్రజలకు తాగునీరు ప్రశ్నార్థం కానుందని తెలిపారు వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఆదాని పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైనఆదాని ప్రతి నిధులు ఈ ప్రాజెక్టు నిర్మాణంపై సర్వే జరిపి ప్రభుత్వం తయారు చేసిన నివేదిక ఆధారంగానే అదాని సంస్థ ముందుకు వెలుతుందని తెలిపారు. రైవాడ జలాశయం ఆయకట్టుకు సాగునీరు లేకపోయినా, విశాఖ నగర ప్రజలకు తాగునీరు ఇవ్వక పోయినా ఆధాని ప్రాజెక్టుకు ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరుకు చేసేస్తున్నారని తెలిపారు. దీంతో అధికారులను ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. ఇంతటి దుర్మార్గానికి ఒడి గట్టిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. వెంటనే నోటిఫికేషన్ రద్దుచేయాలని లేదంటే ప్రజా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వెంకన్న హెచ్చరించారు.


### ప్రధానికి స్వాగతం పలికిన

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు




నర్సీపట్నం మే 2 మేజర్ న్యూస్:అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయంలో ప్రధానిని వ్యక్తిగతంగా కలిసి, సాదరంగా ఆహ్వానించారుఈ సందర్భంగా ప్రధాని మోదీ గారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను అధ్యక్షా అంటూ ఆప్యాయంగా పలకరించారు. అమరావతి రాజధాని అభివృద్ధి పునఃప్రారంభానికి విచ్చేసిన ప్రధానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ మహోత్సవానికి సుడా చైర్మన్ కు ఆహ్వానం



మెలియాపుట్టి.. మే 2. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండలం సుందరాడ గ్రామంలో వెలసిన శ్రీముత్యాల అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఈ నెల 4న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్, జనసేన పార్టీ నాయకులు కొరికాన రవికుమారు శుక్రవారం జనసేన నాయకులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ప్రధాన్, చంద్ర రావు చంటి, బాలరాజు, మణికంత, తదితరులు ఉన్నారు.

# అమరావతి సభకు తరలి వెళ్లిన జనం



మునగపాక మే3 మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రారంభించడంతోపాటు, రాష్ట్రంలో రోడ్లు రక్షణ రైల్వే పారిశ్రామిక మౌలిక రంగ ప్రాజెక్టులు, శంకుస్థాపన మరియుజాతికి అంకితం చేస్తున్నందుకు వస్తున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు మునగపాక మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు బస్సులో బయలుదేరి వెళ్లారు,వీరికి బస్సులో టిఫిను భోజనం వాటర్ తదితర వస్తువులను అందజేసి జెండా ఊపి ప్రారంభించారు, ఎంపీడీవో ఎం ఉషారాణి,ఏవో ప్రసాద్, ఎనర్జీఎస్ ఏపీవో శివ, వెలుగు సిసి వేణు, ఎనర్జీఎస్ దొడ్డి గోవిందా, తదితరులు పాల్గొన్నారు

## 80 లక్షలతో హైవే నుండి తర్లువాడకు రోడ్డు



ఆనందపురం మే2మేజర్ న్యూస్

నేషనల్ హైవే 16 నుండి తర్లువాడ గ్రామానికి 80 లక్షలతో రోడ్డు మంజూరైనట్లు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు పేర్కొన్నారు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ నాబార్డ్ నుండి నిధులు మంజూరుకు కృషి చేసిన శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. శాసనసభ్యులు స్వగృహంలో కలిసి గ్రామస్తులు అభినందన తెలిపారుకూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి చెరవేగంగా జరుగుతున్నాయన్నారు. రోడ్లు కాలువలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు . తల్లువాడ ఐటి హబ్ ఏర్పాటు చేయడానికి 250 ఎకరాలు కేటాయించడంతో హైవే నుండి ఆనందపురం -బాకురుపాలెం కలిసే రోడ్డు వరకు సుమారు మూడు కిలోమీటర్ల ఈ రోడ్డును ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు తెలిపారు రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడంతోశాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, తాత్రాజు అప్పారావు, బంకు రాజు, జనసేన జిల్లా సెక్రటరీ మజ్జి శ్రీను ,సన్యాసిరావు,చందల అప్పలరాజు , అప్పయ్యమ్మ,కొండ్రు శంకర్, గణేష్ ,గ్రామస్థులు అభినందనలు తెలిపారు

## ప్రధానిని కలిసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



అక్కయ్యపాలెం మే2 మేజర్ న్యూస్

విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి స్వాగతం పలికిన బిజెపి ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు

## జనసేన సభ్యత్వం కిట్లు పంపిణీ చేసిన జనసేన నాయకులు శ్రీనుబాబు



ఆనందపురం మే2 మేజర్ న్యూస్

భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు మండలం లోని గోట్టిపల్లి పంచాయతీ వెంకటాపురం గ్రామంలో మండల ఉపాధ్యక్షులు తాడివాడ శివకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి చెరువు పని వద్ద పనిచేసే కార్మికులకు సభ్యత్వం కార్డు లును జనసేన నాయకులు శాకరి శ్రీనుబాబు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ జనసేన ప్రమాద బీమా పాలసీ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ వెన్ని. నాయుడు, జానా అప్పలకృష్ణ, దొంతల వెంకటేష్, మహేష్, పవన్ కుమార్, వాసు హేమంత్ కుమార్ భార్గవ సూరి బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పేషెంట్ కి వాసుపల్లి 5000 ఆర్థిక సాయం

వన్ టౌన్ మేజర్ న్యూస్

వైయస్సార్సీపి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా క్యాన్సర్ పేషెంట్ కు 5000 రూపాయలు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. 27వ వార్డుకు చెందిన రావాడ సత్యారావు పేగు క్యాన్సర్ పేషెంట్ కు రూ 5,000 సొంత నగదు మెడికల్ ఖర్చులకు అందజేశారు. 20 ఏళ్లుగా ప్రజా సేవలో ఉంటూ అధికారంలో ఉన్నా లేకున్నా ఒకేలా తన సేవలు కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ అని సాయం పొందిన బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారులి. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో వైయస్సార్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెడితే ఆయన వారసుడిగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీలో మరిన్ని సేవలు విస్తృతం చేసిన జననేత ఆదర్శంగా తన ఆర్థిక సాయం కొనసాగిస్తున్నానని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. పేద ప్రజలకు అండగా ఉండటమే వైఎస్ఆర్సిపి లక్ష్యం అని, త్వరలో అధికారంలోకి వచ్చిన వెంటనే తన సేవలు మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో34 వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, మాజీ కార్పొరేటర్ మరియు విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ పద్మనాభం అమ్మాజీ,విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ గురజాపు రవి, 27 వ వార్డ్ వార్డ్ అధ్యక్షులు నీలపు సర్వేశ్వర రెడ్డి, 29 వ వార్డ్



అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్త బత్తుల రమేష్,39 వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులు సువార్త రాజు, సౌత్ వైయస్సార్ టిఎన్టియుసి అధ్యక్షులు రాజుపాత్రుడు,సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సంస్కృత విభాగం అధ్యక్షులు సూర్య నాయుడు ఏరిన్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కృష్ణ కుమార్ రెడ్డి, కృష్ణంరాజు,సాగర్, రాము మాస్టర్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఆదివాసీల పైన మావోయిస్టుల పైన హంతక దాడులు

విశాఖపట్నం మే2 మేజర్ న్యూస్

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి న్యూ డెమోక్రసీ నిర్వహించిన ధర్నాలో వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల వక్తల డిమాండ్ కర్రెగుట్టపై సైనిక దాడిని, కగార్ రద్దునీ కోరుతూ మే 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిరసన దినం పాటించాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.దానిలో భాగంగా విశాఖలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 2025, మే 2న ఉదయం 11 గంటల నుండి ఆ పార్టీకి చెందిన విశాఖ, విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ ధర్నా నిర్వహించింది.అటవీ, ఖనిజ సంపదలు, ప్రకృతి వనరుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ కగార్ మధ్య భారత్ ను నెత్తుటి మడుగు గా మార్చుతుంది. బూటకపు ఎన్కౌంటర్ల దశని దాటి ఆదివాసీలను నగ్నంగా ఊచ కోత కోసే స్థాయికి చేరింది. అందులో పరాకాష్ట దశగా కర్రెగుట్ట ఆపరేషన్ కి బరి తెగించింది. రెండు రాష్ట్రాల సరిహద్దులోని విశాలమైన కర్రెగుట్ట ప్రాంతాన్ని వేలాది కేంద్ర ప్రభుత్వ సాయుధ బలగాలతో చుట్టుముట్టింది. పాత్రికేయులతో సహా ఎవరిని రానివ్వకుండా ఇనుప తెరవేసింది. బయట ప్రపంచంతో సంబంధాలు తెంచి ఆ ప్రాంతంలో అనాదిగా నివసిస్తున్న ఆదివాసీల అణిచివేతలో మునిగింది. ఆదివాసీలకు అండగా నిలబడ్డ మావోయిస్టుల ఏరివేత పేరిట సాగిస్తున్న ఈ ఫాసిస్టు దాడిని నిరసిస్తూ కర్రెగుట్ట చుట్టివేత ప్రక్రియను ఉపసంహరించుకోవాలని , ఆపరేషన్ కగారును రద్దు చేసుకోవాలని చర్చలకు సిద్ధపడ్డ మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ నిర్వహించిన ధర్నాలో ఆ పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివాశీలను అభివృద్ధి చేయడానికి పూనుకోవాల్సిన పాలకులు దానికి విరుద్ధంగా వారి హక్కుల పై దాడి దాడి చేయడం దుర్మార్గమన్నారు కార్పొరేట్ శక్తులకు సంపదలను కట్టబడడానికే ఈ దాడి అన్నారు. అణచివేతలు సమస్యలను పరిష్కరించవని చరిత్ర రుజువు చేసిందని ని అందుకు మావోయిస్టులతో చర్చలు జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు డిమాండ్ చేశార సిపిఎం నాయకురాలు మణి



మాట్లాడుతూ చర్చల ద్వారా పరిష్కరించుకుందామని మావోయిస్టు పార్టీ ప్రకటిస్తుంటే రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా అధికారంలోకి వచ్చినటువంటి పాలకులు చర్చలకు సిద్ధపడకుండా, చర్చకు వచ్చిన వారిని చంపుతామనటం చాలా విడ్డూరంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు కాశ్మీర్లో హిందూ మత భక్తులకు అవసరమైన రక్షణ కల్పించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైనది. మరోవైపు అవసరం లేకుండా అడవులకు కగార్ పేరిట లక్షల సైనిక బలగాలను కారణలేకుండా కర్రె గుట్ట చుట్టివేత కోసం దింపింది. ఈ ద్వంద్వ వైఖరిని ప్రశ్నించాలన్నారు కేంద్ర హెూమ్ మంత్రి 2023 కల్లా మావోయిస్టులను అంతం చేస్తానని ప్రకటించడం ఎదురు కాల్పుల పేరిట ఏకపక్ష హత్యలకు పూనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని, కాల్పుల విరమణ ప్రకటించి, చర్చలకు వస్తున్న వారిని కాల్చి చంపమని ప్రోత్సహించడం యుద్ధ నీతికి వ్యతిరేకమైనదని, అందుకే ఆదివాసీలను, మావోయిస్టులను చంపడం ఆపి శాంతి చర్చలు జరపాలని పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు యం. లక్ష్మి డిమాండ్ చేశారు గుంటూరు నుండి వచ్చిన న్యాయవాది సురేష్, డి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ ప్రతినిధి పద్మ, విద్యా ప్రైవేటీకరణ వ్యతిరేక వేదిక ప్రతినిధి కిషోర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె నిర్మల, న్యాయవాది కె ఎస్ చలం మాట్లాడారు. అరుణోదయ కళాకారులు ఆపరేషన్ కగార్ పైన హక్కుల కాలరాత పైన ధర్నా ఆద్యంతము అనేక పాటలు పాడి తమ నిరసన గళాన్ని వినిపించారు

## వనపర్తి పంచాయతీలో కార్యవర్గ సభ్యులు ఏకిగ్రీవం

అచ్యుతాపురం మే 2 మేజర్ న్యూస్..ఎలమంచిలి నియోజకవర్గం సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నునపర్తి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి నగేష్ ఆధ్వర్యంలో నునపర్తి తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా రెడ్డి శ్రీను, ఉపాధ్యక్షులుగా మేడిశెట్టి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శిగా కన్నూరు ఎర్నాయుడు, కోశాధికారిగా యాండ్రా రాజు, సహాయ కార్యదర్శులుగా వియ్యపు నాగేశ్వరరావు, వెన్నెల లక్ష్మి, గెడ్డం విజయలక్ష్మి, కార్యదర్శులుగా దుప్పాడ రమేష్, రెడ్డి కన్నమనాయుడు, సిరంరెడ్డి సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా బూత్ ఇన్చార్జిలుగా 207 కు పితాన సతీష్ ,రెడ్డి ఎరుకు నాయుడు,208 కు రెడ్డి శ్రీను,లాలం రమణబాబు,209



కు మేడిశెట్టి కనక అప్పారావు, పోలవరపు నాగరాజు లను నియమించడం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు రెడ్డి నగేష్ గారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరడం జరిగినది. ఈ సమావేశంలో గొంప నరసింహనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పాల్గొనడం జరిగింది

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

**ఆపరేషన్ కగార్ ను ఆపి కాల్పులు విరమణ ప్రకటించాలి.**

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ డిమాండ్**

పలాస,మే 02,మేజర్ న్యూస్.

మోడీ ప్రభుత్వం సిపిఐ (మావోయిస్టు) పార్టీతో బేషరతుగా శాంతి చర్చలను జరపాలని ఆపరేషన్ కగార్ ను ఆపి కాల్పులు విరమణను ప్రభుత్వం ప్రకటించాలని సిపిఐ యం.యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాంద్ర ప్రకాష్ డిమాండ్ చేశారు.శుక్రవారం పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా న్యూడెమోక్రసీ నిర్వహించిన ధర్నాకు ప్రకాష్ అధ్యక్షత వహించి మాట్లాడారు.ఆదివాసీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసులను గురించి ఏమాత్రం పట్టించుకోకుండా నిరంకుశంగా వారిని కూడా హతమరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చతిస్ఘడ్,తెలంగాణ సరిహద్దులలో ఉన్న కర్రెగుట్ట కొండల్ని పారా మిలటరీ బలగాలతో చుట్టివేయడం పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తోందని ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఉన్నట్టుగా తెలుస్తున్న మావోయిస్టు పార్టీ నాయకులను,కార్యకర్తలను చంపే లక్ష్యంగా భారీ స్థాయిలో సాయుధ బలగాలను కేంద్రీకరించటం జరిగిందని తెలిపారు.ఈ ప్రాంతంలోని మావోయిస్టు పార్టీ నాయకులను నిర్మూలించడానికి ఏప్రిల్ 21 నుండి భద్రతా బలగాలు దాడిని ప్రారంభించిందని అన్నారు.న్యూడెమోక్రసీ జిల్లా సహాయకార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ శాంతి చర్చలకు తమ సంసిద్ధతను తెలియజేస్తూ చేసిన ప్రకటనను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆహ్వానిస్తోందన్నారు.ఏప్రిల్ 24న కూడా తిరిగి ఇదే విధమైన ప్రకటనను ఆ పార్టీ పునరుద్ఘాటించడం జరిగిందని మావోయిస్టు నాయకులు కూడా కాల్పుల విరమణను ఏకపక్షంగా ప్రకటించారని వివరించారు. సాయుధ చర్యలు లేకుండా చేయటానికి సిపిఐ మావోయిస్టు పార్టీ నిర్ణయానికి ప్రతిస్పందనగా ప్రభుత్వం వెంటనే కాల్పులు



విరమణ ప్రకటించాలని ప్రభుత్వం సిపిఐ మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలను వెంటనే మొదలు పెట్టాలని,ఈ ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపేయాలని కోరారు.ఈ ధర్నాలో సిపిఐ యం యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శితాంద్ర ప్రకాష్,జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావుతో పాటు పలు వామపక్ష ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. లిబరేషన్ జిల్లా నాయకులు మద్దిల రామారావు,సిపిఐ పలాస నియోజకవర్గ కార్యదర్శి చాపర వేణు,ప్రజా కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొర్రాయి నీలకంఠం,పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు లక్ష్మణరావు,పికేఎస్ జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన,ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు,సామాజిక కార్యకర్త పోతనపల్లి అరుణ పాల్గొని సందేశాన్ని ఇచ్చారు.పలు ప్రజా సంఘాల నాయకులు పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గౌరకల బాలకృష్ణ,వంకల పాపయ్య,మామిడి భీమారావు,రాపాక మాధవరావు,జడ్డే అప్పయ్య,పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ,ఐ ఎఫ్ టి యు నాయకులు బర్ల గోపి,పోతనపల్లి మల్లేశ్వరరావు,అరుణోదయ జిల్లా నాయకులు యస్.రామారావు,చలపతి, ఆదివాసీ సంఘం నాయకులు సవర బంగ్లా కుమార్, సవర సోమేశు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి రామిరెడ్డి గొప్ప దార్శనికుడు.




నరసన్నపేట మే 2 మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక నాయకులు పూర్వ రాష్ట్ర అధ్యక్షుడుఅమరజీవి దాచూరి రామిరెడ్డి వర్ధంతి కార్యక్రమం మే 2 న సాయంత్రం శ్రీకాకుళం యూటీఎఫ్ భవన్ లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అధ్యక్షతన జరిగింది.ముందుగా రామిరెడ్డి చిత్ర పటానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి,%ఖుఖీ% పూర్వ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ పూల మాలతో అలంకరించి నివాళులర్పించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లండ బాబురావు మాట్లాడుతూ రామిరెడ్డి గొప్ప దార్శనికుడు గా పేర్కొన్నారు.ఉపాధ్యాయ ఉద్యమం కోసం 14 సంవత్సరాల సర్వీసుని వదులుకున్న మహనీయుడు అని తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి మాట్లాడుతూ రామిరెడ్డి నిరాడంబరంగా జీవితాన్ని సాగించారని ,తన జీవితాన్ని ఉద్యమానికి త్యాగం చేశారని, ఉపాధ్యాయులకు రీ గ్రూప్డ్ స్కేల్స్,ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం సాధించి పెట్టారని తెలిపారు.యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ మాట్లాడుతూ రామిరెడ్డి ఉద్యమాన్ని రాష్ట్రం లో నిర్మించడం తో బాటు, దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యమం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ను నిర్మించిన గొప్ప నాయకులనీ కొనియాడారు.కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హనుమంతు అన్నాజీ రావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ కోదండరామయ్య రెడ్డి త్రినాధరావు విశ్వనాథరావు పి సురేష్ కుమార్,బి తౌడు తదితరులు పాల్గొన్నారు

# దిగొచ్చిన అధికారులు

**ఆ ఎనిమిది మందికి పింఛన్లు అందజేత**

**సర్పంచ్ పోరాటంతో**

**లబ్ధిదారులకు న్యాయం**

కోటబొమ్మాళి, మే 2, మేజర్ న్యూస్:గడిచిన మూడు నెలలగా అర్హులైన వృద్ధులకు అధికార పార్టీ నాయకుల వత్తిడితో పింఛన్లు ఇవ్వకుండా నిలుపుదలచేసిన అధికారులకు సర్పంచ్ నిలదీయటంతో సమాధానం చెప్పలేక శుక్రవారం ఆ ఎనిమిది మంది వృద్ధులకు పింఛను అందజేశారు. మండలం కమలనాభపురం గ్రామానికి చెందిన దువ్వారపు అప్పన్న, కర్రి లక్ష్మణ, రోణంకి సింహాచలం, గురువెల్లి గోపాలరావు, కూన సుగ్రీవులు, మొజ్జాడ సూర్యనారాయణ, బొడ్డేపల్లి ధర్మారావు, నెయ్యిల లక్ష్మీనారాయణలకు వృద్ధాప్య పింఛన్లు మూడు నెలలుగా అధికారులు ఇవ్వ లేదు. దీంతో గ్రామ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్రాజు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి అధికారులకు పించను ఎందుకు ఇవ్వటం లేదు తమకు చెప్పాలని గట్టిగా నిలదీయటం, గురువారం సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు డిప్యూటీ ఎంపీడీవో చాంబర్‌లో లబ్ధిదారులతో కలిసి బైటాయించటంతో



చేసేదిలేక శుక్రవారం పింఛనులను అందజేస్తామని చెప్పి అందజేశారు. దీంతో లబ్ధిదారులు సర్పంచ్‌కు, నాయకులకు అభినందనలు తెలిపారు.

## యంత్రా ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌కు ఇద్దరు ఐతమ్ విద్యార్థుల ఎంపిక




టెక్కలి మేజర్ న్యూస్:02

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025 విద్యాసంవత్సరంలో బిటెక్ సిఎస్ఈ, ఐటి కోర్సులు పూర్తిచేసిన జాహ్నవి బరాటం, పాయిల చరణ్ లు హైదరాబాదు కేంద్రంగా ఉన్న యంత్రా ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వార్షిక వేతనంగా ఒక్కొక్కరికి రూ.6 నుండి 8 లక్షల మేర అ కంపెనీ చెల్లిస్తుందన్నారు. గతంలో వీరిద్దరికి నెలకు రూ. 20 వేలు చొప్పున స్టైఫండ్ చెల్లిస్తూ ఇదే కంపెనీ ఇంటర్న్షిప్ ట్రైనింగ్ ఇచ్చిందన్నారు. శిక్షణా కాలంలో ఇచ్చిన హామీ మేరకు ఇదే కంపెనీలో వారికి ఉద్యోగ అవకాశం కల్పించినందుకు యంత్రా ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ వ్యవస్థాపక సిఈఓ తులశీరావు చింత, చీఫ్ డేటా సైంటిస్ట్ సోమేశ్వరరావు చింతలకు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రద్ధతో శిక్షణాకాలం పూర్తిచేసి ఉద్యోగాలు పొందిన జాహ్నవి, చరణ్ కు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీని వాసరావు, హెచ్డిలు డాక్టర్ వై.రమేష్, డాక్టర్ బాలక రమేష్ నాయుడులు అభినందిం చారు.

## మైత్రి ఫౌండేషన్ 10,000 ఆర్థిక సహాయం..



జలుమూరు మే 2 మేజర్ న్యూస్ :

మండలంలోని చల్లవానిపేట గ్రామంనకు చెందిన చల్లవానిపేటలో కళాసిగా పనిచేసిన బొమ్మాలి శ్రీరాములకు మైత్రి ఫౌండేషన్ వారు మే డే సందర్భంగా పదివేల ఆర్థిక సహాయం గురువారం అందించారు. కళాసిగా పనిచేసిన అతనికి కొన్ని రోజుల తర్వాత పెరాలసిస్ బారిన పడిన కదలని స్థితికి చేరుకున్నారు. ఆయనకు వైద్య ఖర్చులు నిమిత్తము అందజేసినట్లు మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు పట్ట త్రినాధరావు , ప్రధాన కార్యదర్శి ఎస్ గోవిందరావు, కార్యదర్శి మెండ రామారావు వీరు ముగ్గురు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

## ఎండలు పై జాగ్రత్తలు తీసుకోవాలి



టెక్కలి మేజర్ న్యూస్:02

ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి హామీ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ హెూమియోపతి వైద్యులు డాక్టర్ ఎస్ ఉమాగౌరీ సూచించారు. మండలంలోని బలరాంపురంలో శుక్రవారం జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు వద్ద ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ఉండాలని, నిరంతరం త్రాగునీరు తాగాలని, పలు జాగ్రత్తలను కార్మికులకు వివరించారు. అనంతరం అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్య రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి చిత్రపటానికి నివాళు



టెక్కలి మేజర్ న్యూస్:02

దాచూరి రామిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య అన్నారు. మండలంలోని స్వర్గీయ దాచూరి రామిరెడ్డి తొమ్మిదవ వర్ధంతి వేడుకలను యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి చిత్రపటానికి ఆయన చేతుల మీదగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాసూరి రామిరెడ్డి వారసత్వాన్ని కొనసాగించాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల ప్రధాన కార్యదర్శి టి వైకుంఠరావు, అధ్యక్షులు కుమారస్వామి, డొంకానా పాపారావు, బి నారాయణరావు, ఎస్ఎస్ సత్యనారాయణ, రుషి, నారాయణరావు, ఎం రాము, టీ వైకుంఠరావు, ఎస్ లక్ష్మణరాజా, కే బాపూజీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ ఏఎస్ఐ రమణ మృతి



**ఆరిలోవ , మే 2 , మేజర్ న్యూస్**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కె.వి. రమణ శుక్రవారం ఉదయం మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ సీక్లీవ్ లో ఉన్నారు . మరలా విధుల్లోకి జాయిన్ అయి సింహాచలం చందనోత్సవంలో విధులు నిర్వహించినట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. అప్పుఘర్లో నివాసముంటున్న ఆయన తన ఇంటి వద్ద బైక్ స్టాండ్ వేస్తూ కిందపడి తలకు తీవ్రమైన గాయం అవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## వృద్ధులు గతానికి వారదులు భవిష్యత్తుకు మార్గదర్శకులు

కశింకోట, మే 2, మేజర్ న్యూస్ దేశవ్యాప్తంగా ఎం పిక చేసిన సీనియర్ సిటిజన్స్ హెూమ్ లు వర్చువల్ గా ప్రారంభోత్సవంలో భాగంగా అనకాపల్లి జిల్లా కశింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ వారిచే నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ హెూమ్ ను భారత రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభించారు. కార్యక్రమానికి మహిళలు, బాలలు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ రాష్ట్ర కార్యదర్శి ఎ. సూర్యకుమారి పాల్గొన్నారు .ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ రాష్ట్రపతి భవన్ లో నిర్వ హించిన కార్యక్రమంలో బారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సీనియర్ సిటి జన్స్ వెల్ఫేర్ పోర్టల్ దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్స్ హెూమ్ ల వర్చు వల్ ప్రారంభోత్సవం జరిగిందని తెలిపారు. అందులో బాగంగా అనకా పల్లి జిల్లా కసింకోట మండలం జి.భీమవరం గ్రామంలోను ప్రారం భించడం జరిగింది అన్నారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్ష్మే పథకాలు అమలు చేస్తున్నాయని, అందరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. పది సంవత్సరాల తరువాత ఈ సంవత్సరం రాష్ట్రానికి కొత్తగా 15 సీనియర్ సిటిజన్ గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ పథకాలు వినియోగించుకొనుటకు గాను అవసరమైన సీనియర్ సిటిజన్ కార్డులను గత నెలరోజులలో లక్ష కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్డులు అవసరమ్మైన వారు వారి సంబంధిత గ్రామ/వార్డు సచివాలయంలో గాని, లేదా వయోవృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయంలోగాని, ఆన్లైన్ పోర్టలులో గాని ధరఖాస్తు చేసుకొని పొందవచ్చునని ఆమె తెలిపారు. సంవత్సరానికి అయిదు లక్షల రూపాయలు వైద్య ఇన్సూరెన్స్ సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని, వారి యోగ క్షేమాలు, బాగోగులు చూసుకోవలసిన బాద్యత వారి పిల్లలు, కుటుంబ సభ్యులపై ఉందన్నారు. వారికి అవసరమైన ఉపకరణాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకులు ఎ. రవిప్రకాష్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య, పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ నిర్వాహకురాలు డి.రజని, సెక్రటరీ ఎమ్. సత్యవాణి, మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానం.

## మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



పలాస,మే 02,మేజర్ న్యూస్

క్రికెట్ విజేతలకు బహుమతులను మాజీ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అందజేశారు.పలాస నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పెంటిబద్ర క్రికెట్ గ్రౌండ్లో గత వారం రోజులుగా జరుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం ఫైనల్ మాచ్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో 16 జట్లు తలపడ్డారు.ఈ టోర్నమెంట్ లో ఫైనల్ కు సూదికొండ మరియు మోగిలిపాడు టీమ్స్ చేరుకున్నాయి.ఫైనల్ మ్యాచ్ లో మోగిలిపాడు పై సూదికొండ విజయం సాధించి విజేతగా నిలిచి సూదికొండ టీమ్ మొదటి బహుమతి గెలుచుకుంది.ఫైనల్లో పరాజయం పొందిందిన మొగిలిపాడు ద్వితీయ బహుమతి సొంతం చేసుకుంది.ఈ కార్యక్రమంలో పలాస మండలం మాజీ ఎంపీపీ బత్తిన.హేమేశ్వరరావు,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ తోపాటు క్రికెట్ క్రీడాకారులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి కృషి.

## జిల్లా ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి.



పలాస,మే 02, మేజర్ న్యూస్.

ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషను ఆవరణలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ప్రజలు వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి,వారితో ముఖా ముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.పబ్లిక్ గ్రీవెన్స్ లో వచ్చే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక ద్వారా పంపించాలని ఎస్పి తెలిపారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల ప్రజలు ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషనులో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి మహేశ్వర రెడ్డి కోరారు

## సైబర్ నేరాలు, ట్రాఫిక్ మరియు దొంగతనాలపై పరవాడ పోలీసుల అవగాహన కార్యక్రమం



**పరవాడ, మే 2, మేజర్ న్యూస్:**

స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద, ప్రజల్లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాద నివారణ, మరియు దొంగతనాలపై అవగాహన కల్పించే కార్యక్రమం ను సీఐఆర్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సిబ్బంది నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు వివిధ నేరాల నివారణకు సంబంధించిన సూచనలు చేశారు. సైబర్ నేరాలకు ప్రధానాంశాలైన సైబర్ మోసాల నివారణకు వ్యక్తిగత డేటా, ఓటిపిలు ఇతరులతో పంచుకోకూడదుఅనిట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, హెల్మెట్ ధరించడం, వేగం నియంత్రణ అవసరంఅనివాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకెళ్లాలనిఅన్నారు. ఇవి లేని వాహనాలపై వాహన తనిఖీలు చేసి ఫైన్ లు విధిస్తారని తెలిపారు.దొంగతనాల నివారణకు సీసీ కెమెరాల ప్రాధాన్యత, తాళాలు సరిగ్గా వేయడం, అనుమానాస్పదులపై నిఘాప్రజల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ప్రజలకు అవగాహన సదస్సులు ప్రాంతాలవారీగా నిర్వహిస్తూ , ప్రజల్లో అవగాహన పెంపొందిస్తామని పరవాడ పోలీసులు తెలిపారు.

## నాటు సారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్



కశింకోట,మే 2 , మేజర్ న్యూస్: మండలంలోని జమాదుల పాలెం గ్రామంలో కరక వారి పాకల వద్ద నాటు సారా విక్రయిస్తున్న కరక చిలకమ్మా అనే మహిళను శుక్రవారం జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, అనకాపల్లి వారి ఆదేశములు మేరకు అనకాపల్లి ప్రోహిబిషన్, ఎక్సై జ్ ఇన్స్పెక్టర్ వై ఎల్ నాయుడు, వారి సిబ్బంది అరెస్టు చేసినట్లు తెలిపారు. సదరు మహిళ రెండు లీటర్లు నాటుసారతో పట్టుబడినట్లు తెలిపారు. ప్రొఫెసనం చట్టం ప్రకారం ఈ కార్యక్రమంలో కశింకోట మండలం, జమ్మాదులపాలెం గ్రామ శివారున కరక వారి పాకల వద్దన నాటు సా రాయి విక్రయాలు జరుగుతున్నట్టుగా వచ్చిన సమాచారం మేరకు దాడులు చేయగా కరక చిలకమ్మ రమణ, ఏజ్: 46. జమ్మాదులపాలెం గ్రామం, కశింకోట మండలం అనే ఆడ మనిషి 2 లీటర్ల నాటు సారాయి తో పట్టు పడినట్టు తెలిపారు. ఈ దాడులు లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ లు ఎ ఓస్వి నారాయణ, సిబ్బంది ఎం వి ఎస్ రమేష్, ధనలక్ష్మి, శంకర్ పాల్గొన్నారు.

## 4 నుంచి సుఫద వేసవి తరగతులు: శ్రీహరి శర్మ



లక్కవరపుకోట ఏప్రిల్ )మండలములోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లో గల శ్రీ సీతారామ ఆలయ ప్రాణాంగనములో ఆదివారం నుంచి సుపద ఆశ్రమం ద్వారా వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ తెలిపారు ఈ తరగతులు ఉదయం 5.50 గంటల నుంచి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నామని భారతీయ సంస్కృతి సంప్రదాయ విలువలు మాతృ భాషా పరిరక్షణే ద్యేయంగా సుపద సృష్టి కర్త ఆచార్య యూ వి ఏ ఎం రాజూ మాస్టర్ ఆధ్వర్యములో 21 ఏండ్ల నుంచి ఈ సుపద స్వచ్ఛంద సేవాసంగం పని చేస్తుంది అని శ్రీ హరి శర్మ తెలిపారు విద్యార్థి దశనుంచే మన దేశం గొప్పదనాన్ని మన సంస్కృతి మన సనాతన ధర్మము యొక్క విశిష్టతను తెలిపి తద్వారా విద్యార్థులలో దేశ భక్తి నైతికత పై ద్రుష్టి సారించి